


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 287 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం ఆదివారం 23 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 287 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SUN 23 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## నారా లోకేశ్.. విద్యార్థుల్లో విద్యార్థిగా..

# టీచర్లలో టీచర్ గా..!

- విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం
- విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం
- విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట
- విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం
- లోకేశ్ ఆచరణాత్మక శైలిపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి హర్షం

- మిగతా 2లో





# డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్ నీ ఇష్టం!

## జగన్‌కు నారా లోకేశ్ ఐదోసారి సవాల్

- విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశం
- డీఎస్సీపై చర్చకు రావాలంటూ జగన్‌కు ఐదోసారి సవాల్ విసిరిన లోకేశ్
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని హామీ
- కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తానని భరోసా
- వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చేవారికి నో ఎంట్రీ అని స్పష్టం చేసిన లోకేశ్
- త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు

**పెన్ పవర్ డెస్క్:** డీఎస్సీ నియామకాలపై చర్చకు రావాలంటూ వైసీపీ అధినేత జగన్ కు తాను ఐదోసారి సవాల్ విసురుతున్నానని, దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. "టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదు, బయటకు రా!" అని లోకేశ్ తీవ్ర స్వరంతో జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీకి మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఎలా పనిచేశారని ఆయన ఎద్దేవా చేశారు. "ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్, ఇప్పుడు మేం పారదర్శకంగా భర్తీ చేసిన 16 వేల ఉద్యోగాలపై దుష్ప్రచారం చేస్తున్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లు అంటే కూడా ఆయనకు అవగాహన లేదు. అసెంబ్లీలో వారి ఆరోపణలకు సమాధానం చెప్పినా, బయటకు వచ్చి మళ్లీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కష్టపడి టెట్, డీఎస్సీ రాసి ఎంపికైన ఉపాధ్యాయులను అవమానించడం మానుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు. జగన్ చెప్పే అబద్ధాలను కార్యకర్తలు బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

### కార్యకర్తలే పార్టీకి బలం

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వారి

- మిగతా 2లో

## ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు

# తీసుకురాకపోతే అది ఎవరితప్పు?

- మెగా డీఎస్సీపై విమర్శలను తిప్పికొట్టిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పేపర్లు ప్లంబర్లతో దిద్దించారని ఆరోపణ
- రాజకీయ చెత్తను కూడా శుభ్రం చేయాలని ప్రజలకు పిలుపు
- గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారన్న సీఎం
- ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారుస్తామని హామీ



**పెన్ పవర్ డెస్క్:** మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. "మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే క్రీడాకారులకు

- మిగతా 2లో

## అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు..

- నెట్‌జీరో గ్రామమే లక్ష్యం.. అలవరం కోడూరులో సీఎం చంద్రబాబు పర్యటన
- పర్యావరణ పరిరక్షణను ఇంటింటి ఉద్యమంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- వంటగది వ్యర్థాలతో సేంద్రియ ఎరువు, మురుగునీటికి ఇంటి వద్దే పరిష్కారాలు
- సౌర విద్యుత్‌తో ఇండక్షన్ స్టవ్ వినియోగం ద్వారా గ్యాస్, కరెంట్ ఆదా
- ఆదర్శంగా నిలుస్తున్న నెట్‌జీరో విధానాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళిక






### ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త

## 10,060 పోస్టులతో 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల

- విడుదలైన ఏపీ జాబ్ క్యాలెండర్
- 4 దశల్లో 10,060 ఉద్యోగాల భర్తీ
- సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వరుసగా నోటిఫికేషన్లు
- ఉన్నత విద్యాశాఖలో ఇప్పటికే 1,500 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం భారీ శుభవార్త అం దించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 పోస్టులను భర్తీ చేసేందుకు ఉద్దేశించిన "జాబ్ క్యాలెండర్-2026"ను విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక

- మిగతా 2లో




# బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ

- ఢిల్లీలో బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంతో ప్రధాని మోదీ సమావేశం
- కొత్త ఆలోచనలతో పార్టీని బలోపేతం చేయాలని బృందానికి దిశానిర్దేశం
- యువతను లక్ష్యంగా చేసుకుని 'యువ సంవాద్' కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి
- యూపీ, పంజాబ్ ఎన్నికల సన్నద్ధతపై త్వరలో పార్టీ సమీక్ష
- 'వందేమాతరం'పై కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ బీజేపీ తీర్మానం

- మిగతా 2లో

## సెప్టెంబరు 1 నుంచి తమిళ సినిమాలు నో రిలీజ్...

- ఓటీటీ స్ట్రీమింగ్ నిబంధనలపై థియేటర్ యాజమాన్యాలతో వివాదం
- ఎనిమిది వారాల తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని డిమాండ్
- నిర్మాతల మండలి కీలక ప్రకటన, షూటింగ్‌లకు ఇబ్బంది లేదు

- మిగతా 2లో




## రూ.7,000 కోట్లతో కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్లు..

### తెలంగాణకు ప్రయోజనం



- రూ.7,000 కోట్లతో ఎల్‌పీజీ పైప్‌లైన్ విస్తరణకు కేంద్రం ఆమోదం
- తెలంగాణలోని చర్లపల్లి నుంచి నాగ్‌పూర్ వరకు కీలక మార్గం
- దేశవ్యాప్తంగా 1,800 కిలోమీటర్ల మేర కొత్త లైన్ల నిర్మాణం
- ప్రాజెక్టును చేపట్టనున్న గెయిల్ ఇండియా లిమిటెడ్
- తగ్గనున్న రవాణా ఖర్చులు, ప్రమాదాల ముప్పు

**పెన్ పవర్ డెస్క్:** దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ. 7,000 కోట్ల వ్యయంతో ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ

- మిగతా 2లో

## యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 సీజన్ 2

### పోస్టర్ ఆవిష్కరించిన దిల్ రాజు.. ఫస్ట్ ప్రైజ్ రూ.3 లక్షలు!

**పెన్ పవర్ డెస్క్:** తెలంగాణ సంస్కృతి, పండుగలు, చరిత్రను తమ కెమెరాతో ప్రపంచానికి చూపించాలనుకునే యువ ఫిల్మ్ మేకర్స్‌కు అదిరిపోయే అవకాశం . బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 - సీజన్ 2' నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. యువతలోని సృజనాత్మకతకు పదును

- మిగతా 2లో






# నన్ను, నా కుటుంబాన్ని టార్గెట్ చేశారు..

### మంత్రి కొండా సురేఖ లేఖ

- అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీకి విజ్ఞప్తి
- విచారణ జరుగుతున్న సమయంలో తనపై బహిరంగ విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్య
- కుమార్తె వ్యాఖ్యలను సురేఖ ఖండించాలని మల్లు రవి సూచన
- సురేఖ వివరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసిన మల్లు రవి

- మిగతా 2లో

## రూ.150కోట్ల నగదు బదిలీ..

### మరో వివాదంలో బీసీఐ చైర్మన్



**పెన్ పవర్ డెస్క్:** నల్సార్ విశ్వవిద్యాలయానికి సంబం ధించి ఓ నిర్ణయంతో ఇటీవల వార్తల్లో నిలిచిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బీసీఐ ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర మరో వివాదంలో చిక్కుకున్నారు. మిశ్ర ఆధ్వర్యంలో బీసీఐలో ఆర్థిక అవకతవకలు, అనుమానాస్పద

- మిగతా 2లో

# ఎడిటర్ వ్యూ

## డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్ నీ ఇష్టం!

- మొదటి పేజీ తరువాయి

త్యాగాల పునాదులపైనే పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. "కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది. కార్యకర్తలు నన్ను వెతుక్కుంటూ రావాల్సిన పనిలేదు. కష్టపడే వారిని నేనే వెతుక్కుంటూ వస్తాను" అని ఆయన భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను న్యాయబద్ధంగా తొలగిస్తామని, ఇప్పటికే 75 శాతం కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నీరు-చెట్టు బిల్లుల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

గత ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని లోకేశ్ అన్నారు. "భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. అయితే, వైసీపీ ఎంపీ గురుమూర్తి కాగ్నిజెంట్ సంస్థకు భూ కేటాయింపు అడ్డుకోవాలని కోర్టును ఆశ్రయించడం వారి అభివృద్ధి నిరోధక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

## అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు..

పర్యావరణ పరిరక్షణను ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఇంటింటి ఉద్యమంగా మార్చి, గ్రామాలను స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు 'నెట్‌జీరో' విధానాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించి, పర్యావరణహిత జీవనశైలిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. శనివారం 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలవరం కోడూరు గ్రామంలో సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా, గ్రామంలో అమలు చేస్తున్న నెట్‌జీరో కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటింటా సౌర విద్యుత్ వినియోగం, పరిశుభ్రమైన వంట విధానాలు, తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ, మురుగునీటిని ఇంటి వద్దే శుద్ధి చేయడం వంటి పద్ధతుల ద్వారా గ్రామాలను ఎలా ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారో

**క్షేత్రస్థాయిలో కార్యక్రమాల పరిశీలన**

కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు, గ్రామానికి చెందిన జె. మహేశ్వరరావు ఇంటిని సందర్శించారు. మహేశ్వరరావు కుటుంబం చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాలను సీఎం ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వంటింటి నుంచి వెలువడే తడి వ్యర్థాలను ప్రత్యేక కంపోస్ట్ గుంతలో వేసి సేంద్రియ ఎరువుగా మార్చుతున్న విధానాన్ని వారు ముఖ్యమంత్రికి చూపించారు. దీనివల్ల ఎరువుల ఖర్చు తగ్గడమే కాకుండా, వ్యర్థాల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని వివరించారు.అలాగే, ఇంటి నుంచి వెలువడే మురుగునీటిని బయటకు వదలకుండా, ఆవరణలోనే నిర్మించిన ఇంకుడు గుంతలోకి మళ్లిస్తున్న విధానాన్ని సీఎం పరిశీలించారు. ఈ 'ఇన్‌సిటు వేస్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్' వల్ల రోడ్లపై మురుగు నిలవకుండా, దోమల బెడద తగ్గి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని లబ్ధిదారులు తెలిపారు. ప్రభుత్వం 'దీపం' పథకం కింద సిలిండర్లు అందిస్తున్నప్పటికీ, ఇండక్షన్ స్టవ్ వాడకం ద్వారా గ్యాస్‌పై ఆధారాపడటాన్ని తగ్గించుకుంటున్నామన్నారు. ఇంటిపై ఏర్పాటు చేసిన 3 కిలోవాట్ల సోలార్ ప్యానెల్ ద్వారా వచ్చే విద్యుత్‌తోనే ఇండక్షన్ స్టవ్ నడుపుతుండటంతో కరెంట్ బిల్లు కూడా ఆదా అవుతోందని వివరించారు. ఈ ఆదర్శ విధానాలను పాటిస్తున్న మహేశ్వరరావు కుటుంబాన్ని ముఖ్యమంత్రి అభినందించి, వారితో సెల్ఫీ దిగారు. అలవరం కోడూరులో అమలవుతున్న నెట్‌జీరో విధానాలను రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు విస్తరింపజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## సెప్టెంబరు 1 నుంచి తమిళ సినిమాలు నో రిలీజ్...

తమిళ చిత్ర పరిశ్రమలో మరోసారి సంక్షోభం నెలకొంది. ఓటీటీ స్ట్రీమింగ్ నిబంధనలపై థియేటర్ యాజమాన్యాలతో తలెత్తిన విభేదాల నేపథ్యంలో, 2026 సెప్టెంబర్ 1 నుంచి కొత్త సినిమాల విడుదలను నిలిపివేయాలని తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ (టీఎఫ్‌పీసీ) కీలక నిర్ణయం తీసుకుంది.ఈ వివాదానికి ప్రధాన కారణం.. థియేటర్లలో విడుదలైన సినిమాలను ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ చేసే కాలపరిమితి. సినిమా విడుదలైన ఎనిమిది వారాల తర్వాతే ఓటీటీలోకి రావాలని థియేటర్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. సినిమాలు త్వరగా ఓటీటీలో అందుబాటులోకి రావడం వల్ల ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గుతోందని, తద్వారా తమ వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, నిర్మాతలు మాత్రం తమ వాణిజ్యపరమైన వెసులుబాటును కోరుకుంటున్నారు. ఈ వివాదం పరిష్కారమయ్యే వరకు కొత్త సినిమాలను విడుదల చేయకూడదని నిర్మాతల మండలి స్పష్టం చేసింది. అయితే, ఇది పూర్తిస్థాయి బంద్ కాదని, సినిమా షూటింగ్‌లు, పోస్ట్ ప్రొడక్షన్ పనులు యథావిధిగా కొనసాగుతాయని వెల్లడించింది. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, తమిళనాడు థియేటర్ యజమానుల సంఘం ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిణామం సెప్టెంబర్ నెలతో పాటు ఆ తర్వాత విడుదల కావాల్సిన పలు చిత్రాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 సీజన్ 2 పోస్టర్ ఆవిష్కరించిన దిల్ రాజు.. ఫస్ట్ ప్రైజ్ రూ.3 లక్షలు!

- మొదటి పేజీ తరువాయి

పెట్టడంతో పాటు.. భవిష్యత్ సినీ ప్రయాణానికి ఓ మంచి ప్లాట్‌ఫామ్‌గా ఈ పోటీలు నిలవనున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, టీఎఫ్‌డీసీ ఈడీ కిషోర్ బాబులతో కలిసి ఆవిష్కరించారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలను ఇతివృత్తాలుగా తీసుకుని షార్ట్ ఫిల్మ్స్, పాటల పోటీలు నిర్వహించనున్నట్లు దిల్ రాజు తెలిపారు. ఈసారి పోటీలను మరింత విస్తృతం చేస్తూ కొత్తగా జానపద పాటలు, ప్రభుత్వ పథకాలపై ఇన్‌ఫ్లుయెన్సర్ల వీడియోలు, వ్యాసాలు కు కూడా ఈ 'యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 -- సీజన్ 2' లో అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని దిల్ రాజు కోరారు.

**యువతకు సినీ రంగంలో అవకాశాలు..**

ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టిస్తాయని, సృజనాత్మక కంటెంట్‌కు వేదికగా నిలుస్తాయని క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు.

**రూ.3 లక్షల బంపర్ ప్రైజ్..**

ఈ పోటీల్లో విజేతలకు భారీ నగదు బహుమతులు అందించనున్నారు. ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ.1 లక్షగా ప్రకటించారు. మరో ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున కన్సోలేషన్ ప్రైజ్ అందించనున్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు కూడా అందజేస్తారు.

**డెడ్‌లైన్ ఎప్పుడంటే?**

షార్ట్ ఫిల్మ్ నిడివి 3 నిమిషాలకు, పాటల రన్‌టైమ్ 5 నిమిషాలకు మించకూడదు. వీడియోలు 4ఖ రిజల్యూషన్‌లో ఉండాలి. ఆసక్తి ఉన్నవారు తమ ఎంట్రీలను 2026 సెప్టెంబర్ 15లోపు youngfilmmakerschallenge@gmail.comకు లేదా 8125834009 వాట్సాప్ నంబర్‌కు పంపాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తెలిపింది.నిపుణులతో కూడిన జ్యూరీ ఉత్తమ ప్రతిభను ఎంపిక చేయనుంది. యువతకు భవిష్యత్‌లో సినీ అవకాశాలకు మార్గం చూపడంతో పాటు తెలంగాణ గొప్పదనాన్ని కొత్త తరానికి, ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా ఈ ఛాలెంజ్ నిలవనుంది. మీ కథ.. మీ కెమెరా.. మీ క్రియేటివిటీ.. చూపించి రూ.3 లక్షల బహుమతి అందుకోండి మరి.

# ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే అది ఎవరితప్పు?

- మొదటి పేజీ తరువాయి

ప్రాధాన్యం ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టడం దుర్మార్గం. గొడ్డలి పార్టీ అధినేత పీఏ వందల కోట్లు సంపాదించారు, దాని గురించి ఎవరూ మాట్లాడరేం?" అని నిలదీశారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు.

గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలు, నేరాలు, ఘోరాలనే నమ్ముకుంది. వారి హయాంలో సరఫరా చేసిన నకిలీ మద్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి, తమకు నచ్చని వారి భూములను 22ఏ జాబితాలో పెట్టారు. ఆ దుర్మార్గాలను సరిదిద్దడానికే మాకు మూడేళ్ల సమయం పడుతోంది. ఇప్పుడు మేం ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి-మీ హక్కు' పేరుతో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచారు" అని చంద్రబాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రెండింతల సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి పనులు చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "గత పాలకులు సంక్షేమం ఇస్తున్నామని చెప్పి రోడ్లు కూడా వేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక రోడ్ల రూపురేఖలు మార్చాం. ప్రజలు ఈ చెత్తతో పాటు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలి. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలదే. అప్పుడే రాజకీయ నేతలూ తప్పులు చేయరు" అని పిలుపునిచ్చారు.

'దీపం 2.0' ద్వారా నాలుగు నెలలకు ఒకసారి మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను ఆడబిడ్డల ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో ఇప్పుడు ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకు విద్యార్థులు వస్తున్నారని, ప్రపంచాన్ని జయించే విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి మన ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. ప్రతి గ్రామం 'జీరో వేస్ట్' గ్రామంగా మారాలని ఆకాంక్షించారు. "రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశాం. చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నాం. స్వచ్ఛ రథాల ద్వారా చెత్త సేకరించి, నిత్యావసర సరుకులు అందిస్తున్నాం. 'స్వయం' పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం" అని వివరించారు.

ఈ సందర్భంగా పలు హామీలు ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31న ప్రారంభిస్తున్నామన్నారు. వచ్చే నెలలోనే పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరందిస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని, 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ నిర్మిస్తామని చెప్పారు. స్థానిక యువతకు స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి నైపుణ్యాలు అందిస్తామన్నారు. రూ.29 కోట్లతో ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులు, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు మంచి చెడులను విశ్లేషించి, మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు.

# నారా లోకేశ్.. విద్యార్థుల్లో విద్యార్థిగా.. టీచర్లలో టీచర్ గా..!

విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అనుసరిస్తున్న వినూత్న పంథా అందరినీ ఆకట్టుకుంటోంది. సంప్రదాయ పర్యటనలకు భిన్నంగా, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా ఆయన నేరుగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమవుతున్నారు. వారిలో ఒకరిగా కలిసిపోయి, సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే పరిష్కారాలకు చొరవ చూపుతున్నారు. "ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్" రూపకల్పనే లక్ష్యంగా ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం విద్యావర్గాల్లో కొత్త ఆశలు రేపుతోంది.

విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివీస్ సంస్థ సహకారంతో ఆధునీకరించిన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. గతంలో తాను ఈ పాఠశాలను సందర్శించినప్పుడు క్రీడా మైదానం మోకాలి లోతు నీటిలో ఉండటాన్ని గమనించారు. విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసుకుని, దివీస్ యాజమాన్యంతో మాట్లాడి అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలను అభివృద్ధి చేసేలా ఒప్పించారు. నేడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మారిన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆధునాతన ప్లేగ్రౌండ్‌ను చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ప్రసంగాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు మైక్ అందించి వారి అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్నారు. వారు అడిగిన సరదా ప్రశ్నలకు అంతే ఉత్సాహంగా సమాధానాలిచ్చి వారిలో ఒకరిగా కలిసిపోయారు.

అనంతరం విజయనగరం పర్యటనలోనూ లోకేశ్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. దాసన్నపేట బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అక్కడ ఉపాధ్యాయులకు కెమిస్ట్రీపై పునశ్చరణ తరగతులు జరుగుతుండగా, వారికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా నిశ్శబ్దంగా వెళ్లి ఉపాధ్యాయుల మధ్య కూర్చున్నారు. శ్రద్ధగా పాఠం వింటూనే, విరామ సమయంలో వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన అంశాలపై తక్షణమే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషించారు.మంత్రి హోదాను పక్కనపెట్టి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు లోకేశ్ అనుసరిస్తున్న ఈ ఆచరణాత్మక విధానంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది సమస్యల పరిష్కారం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని అభిప్రాయపడుతున్నారు.

## రూ.7,000 కోట్లతో కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్లు..

- మొదటి పేజీ తరువాయి

మండలి (పీఎన్‌జీఆర్‌బీ) ఆమోదం తెలిపింది. ఈ బృహత్తర ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి గణనీయమైన లబ్ధి చేకూరనుంది.ప్రభుత్వ రంగ సంస్థ గెయిల్ (ఇండియా) లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు 1,800 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్లను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ వరకు 556 కిలోమీటర్ల పొడవైన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనితో పాటు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ వరకు (611 కి.మీ.), మహారాష్ట్రలోని శిక్రాపూర్ నుంచి కర్ణాటక, గోవాలోని హుబ్లీ వరకు (633 కి.మీ.) మరో రెండు ప్రధాన మార్గాలను కూడా నిర్మించనున్నారు.

ఈ పైప్‌లైన్లు తెలంగాణ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల గుండా వెళతాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే దేశంలోని మొత్తం ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ ప్రస్తుతం ఉన్న 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు విస్తరిస్తుంది. పైప్‌లైన్ల ద్వారా గ్యాస్ సరఫరాను పెంచడం వల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, రహదారులపై ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాల ముప్పు కూడా గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ నూతన జాతీయ పదాధికారులతో సమావేశమయ్యారు. కొత్త ఆలోచనలు, దృక్పథాలతో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలతో పార్టీకి ఉన్న సంబంధాలను మరింతగా పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సంస్థాగత సమావేశాలు ఇలాంటి కొత్త ఆలోచనలకు వేదికగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశం అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఫొటోలను పంచుకున్నారు. "సంస్థాగత సమావేశాలు పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజలతో సంబంధాలు పెంచుకోవడానికి కొత్త ఆలోచనలను అందిస్తాయి. కొత్త బృందంతో సమావేశం అద్భుతంగా జరిగింది," అని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ప్రధానికి బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్వాగతం పలికారు. ఈ వారం మొదట్లో ప్రకటించిన నితిన్ నబిన్ కొత్త జాతీయ బృందంతో ప్రధాని మోదీ భేటీ కావడం ఇదే తొలిసారి.

ఈ కొత్తగా నియమించిన 65 మంది సభ్యుల బృందంలో 51 మంది కొత్త ముఖాలకు అవకాశం కల్పించడం గమనార్హం. రాబోయే రోజుల్లో చేపట్టబోయే పలు సంస్థాగత, ప్రజా సంబంధ కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా యువతతో మమేకం కావడమే లక్ష్యంగా 'యువ సంవాద్' (యువతతో సంప్రదింపులు) కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. 14 ఏళ్లు పైబడిన యువతను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమాల సమన్వయ బాధ్యతను భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)కు అప్పగించారు.అలాగే, రాబోయే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించారు. దీనిపై సమీక్షించేందుకు ఆదివారం పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్.. రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లతో మరో సమావేశం నిర్వహించనున్నారు.

**'వందేమాతరం'పై బీజేపీ తీర్మానం**

ఇదే సమయంలో, 'వందేమాతరం' గౌరవాన్ని, చారిత్రక వారసత్వాన్ని కాపాడతామంటూ బీజేపీ శనివారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

1937 నాటి తీర్మానానికి కట్టుబడి, జాతీయ గీతంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. మతపరమైన ఒత్తిళ్లు, రాజకీయ బుజ్జగింపులు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వందేమాతరాన్ని కుదించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. వందేమాతరం చరిత్ర, ప్రాముఖ్యతపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించింది.

## రూ.150కోట్ల నగదు బదిలీ.. మరో వివాదంలో బీసీఐ చైర్మన్

- మొదటి పేజీ తరువాయి

నియామకాలు చోటుచేసుకున్నాయని కో-ఛైర్మన్ వై.ఆర్ సదాశివరెడ్డి ఆరోపించారు. కౌన్సిల్ అను మతి లేకుండా ఆయన బంధువులకు నియామ కాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అధికారాలను దుర్వినియోగం చేసినందుకు గాను 15 రోజుల్లోగా పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కోరారు.

**ప్రైవేట్ ట్రస్ట్‌కు రూ.150కోట్ల బదిలీ**

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బీసీఐ ట్రస్ట్‌ను మనన్‌కుమార్ మిశ్ర పని చేయకుండా అడ్డుకున్నారని.. దాని స్థానంలో 2020లో 'బీసీఐ ట్రస్ట్ పెరల్ ఫస్ట్' అనే కొత్త ట్రస్ట్‌ను నమోదు చేశారని సదాశివరెడ్డి ఆరోపించారు. బీసీఐ నిధుల నుంచి రూ.150 కోట్లను ఈ ట్రస్ట్‌కు బదిలీ చేయడానికి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ట్రస్ట్‌కు విరాళాలు ఇవ్వాలని.. దీజ× నుంచి గుర్తింపు, పునరుద్ధరణను కోరిన లా కళాశాలలను డిమాండ్ చేసేవారని ఆరోపించారు. చట్టబద్ధమైన నిధులను ప్రైవేట్ ట్రస్ట్‌కు బదిలీ చేసినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

బీసీఐ సిబ్బందిలో ఎక్కువ మంది మనన్‌కుమార్ మిశ్ర కుటుంబ సభ్యులు, ఆయనతో వ్యక్తిగత సంబంధాలు ఉన్నవారేనని సదాశివ పేర్కొన్నారు. వారి నియామకాలను సమర్థించేలా ఎంపిక కమిటీలు.. మెరిట్ జాబితాల రికార్డులు కౌన్సిల్ వద్ద లేవన్నారు. నిధులు, నియామకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**ఎన్నుకున్నందువల్లే పదవిలో ఉన్నా..**

తనపై వస్తున్న ఆరోపణలపై బీసీఐ ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర స్పందించారు. బీసీఐ పార్లమెంట్ చట్టం కింద ఏర్పడిందని.. ఛైర్మన్ పదవీకాలంపై ఆ చట్టం ఎలాంటి పరిమితిని విధించలేదని పేర్కొన్నారు. ఆ చట్ట ప్రకారమే ఆరుసార్లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యానని తెలిపారు. పదవి నుంచి వైదొలగే సమస్యే లేదన్నారు.

## ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త 10,060 పోస్టులతో 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల

- మొదటి పేజీ తరువాయి

శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఆగస్టు 22, 2026న జీవో నెం.81ను జారీ చేశారు. ఈ నియామక ప్రక్రియను నాలుగు విడతల్లో పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీపీఎస్సీ, ఏపీఎస్ఎల్‌పీఆర్‌బీ (పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు), డీఎస్సీ వంటి నియామక సంస్థల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.ప్రభుత్వ ప్రాధాన్యతలైన మౌలిక సదుపాయాల కల్పన, విద్య, సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, "స్వర్ణాంధ్రఏ2047" లక్ష్యాలకు అనుగుణంగా ఈ పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 10,060 పోస్టులను నాలుగు దశల్లో భర్తీ చేయనుండగా, వాటి షెడ్యూల్ కింది విధంగా ఉంది:

మొదటి విడత: 1,523 పోస్టులు (ఇప్పటికే ఉన్నత విద్యా శాఖ 2026 మే 15న నోటిఫికేషన్ జారీ చేసింది).
రెండో విడత: 3,231 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 సెప్టెంబర్ 15).
మూడో విడత: 2,311 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 అక్టోబర్ 15).
నాలుగో విడత: 2,995 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 అక్టోబర్ 15).

**ఇప్పటికే తొలి దశ నోటిఫికేషన్ జారీ కాగా, మిగతా మూడు దశల వివరాలు ఇవిగో!**

రెండో విడత: 3,231 పోస్టులు (నోటిఫికేషన్: 2026 సెప్టెంబర్ 15)
సెప్టెంబర్‌లో జారీ చేయనున్న ఈ నోటిఫికేషన్‌లో గ్రూప్-1 సర్వీసులతో పాటు పోలీస్ శాఖలో అత్యధిక పోస్టులు ఉన్నాయి.
సెప్టెంబర్‌లో జారీ చేయనున్న ఈ నోటిఫికేషన్‌లో గ్రూప్-1 సర్వీసులతో పాటు పోలీస్ శాఖలో అత్యధిక పోస్టులు ఉన్నాయి.
గ్రూప్-1 సర్వీసులు (149 పోస్టులు): డిప్యూటీ కలెక్టర్: 11 డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ): 36 అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ): 14 మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-××: 12 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్: 35 డిప్యూటీ రిజిస్ట్రార్ (సహకార శాఖ): 10
ఇతర కీలక పోస్టులు (3,082): పోలీస్ శాఖ: సివిల్ ఎస్సై (182), ఏఆర్ ఎస్సై (116), సివిల్ కానిస్టేబుల్స్ (542), ఏఆర్ కానిస్టేబుల్స్ (205), కమ్యూనికేషన్ కానిస్టేబుల్స్ (200), ఏపీఎస్పీ ఎస్సై (71), ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ (80) సహా మొత్తం 1,500కు పైగా పోస్టులున్నాయి.
ఇతర శాఖలు: వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (164), అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (196), ఫైర్‌మెన్ (158), జైలు వార్డర్లు (171), హార్టికల్చర్ ఆఫీసర్ (45), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-××× (దేవాదాయ శాఖ) (104).
మూడో విడత: 2,311 పోస్టులు (నోటిఫికేషన్: 2026 అక్టోబర్ 15)
ఈ దశలో గ్రూప్-2, ఇంజనీరింగ్, ప్రొహిబిషన్ శాఖల్లోని కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు.
గ్రూప్-2 సర్వీసులు (673 పోస్టులు): డిప్యూటీ తహశీల్దార్: 200 డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్: 176 గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఆఫీసర్ (జీఎస్టీఓ): 40 ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ సబ్-ఇన్‌స్పెక్టర్: 25 సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-××: 7 సచివాలయం, హెచ్‌ఓడీలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, అకౌంటెంట్లు.
ఇంజనీరింగ్, ఇతర పోస్టులు (1,638): అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఏఈఈ): ఇరిగేషన్ (224), పంచాయతీరాజ్ (100), గ్రామీణ నీటి సరఫరా (73), ఆర్‌డబీ (75) సహా పలు శాఖల్లో మొత్తం 428 పోస్టులు.
విద్యుత్ సంస్థల్లో ఏఈఈలు: ఏపీ ట్రాన్స్‌కో (200), ఏపీ జెన్‌కో (100), డిస్కంలు (మొత్తం 329) కలిపి 629 పోస్టులు.
ఇతరాలు: ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ కానిస్టేబుల్ (400), అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (50).
నాలుగో విడత: 2,995 పోస్టులు (నోటిఫికేషన్: 2026 అక్టోబర్ 15)
ఈ విడత దాదాపు పూర్తిగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి (మెగా డీఎస్సీ) కేటాయించారు.
పాఠశాల విద్యా శాఖ (2,991 పోస్టులు): సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ), స్కూల్ అసిస్టెంట్లు, ఇన్‌స్ట్రక్టర్లు, డీఈవో పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. సబ్జెక్టుల వారీగా ఖాళీల వివరాలను సంబంధిత డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకటిస్తారు.
వయోజన విద్య: అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు 4 ఉన్నాయి.
ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సంబంధిత శాఖలు వెంటనే ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, అర్హతలకు సంబంధించిన సమాచారాన్ని నియామక సంస్థలకు అందించాలని ఆదేశించారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్, రిజర్వేషన్ పాలసీ, సర్వీస్ రూల్స్‌ను కచ్చితంగా పాటిస్తూ నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ భారీస్థాయి నియామక ప్రకటనతో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులలో కొత్త ఆశలు చిగురించాయి..

## నన్ను, నా కుటుంబాన్ని టార్గెట్ చేశారు..

హైదరాబాద్: టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ మరో లేఖ రాశారు. తనను, తన కుటుంబాన్ని కొందరు లక్ష్యంగా చేసుకున్నారన్నారు. తనను లక్ష్యంగా చేసుకొని అవమానకరంగా వ్యాఖ్యలు చేస్తున్న వారి వెనుక ఉన్న వ్యక్తుల్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవిని కోరారు. కమిటీ నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చానని, అయినా పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ కొనసాగుతున్న సమయంలోనే తనపై బహిరంగంగా విమర్శలు చేయడం సరికాదని, దీన్ని కమిటీ పరిశీలించాలని కోరారు.

**కుమార్తె మాటల్ని సురేఖ ఖండించాలి: మల్లు రవి**

మరోవైపు, మంత్రి సురేఖ లేఖ రాయడానికి ముందు ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. సురేఖ ఇచ్చిన వివరణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కుమార్తె వ్యాఖ్యలను ఒక మంత్రిగా ఆమె ఖండించాలని సూచించారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం తనకు సంబంధం లేదని సురేఖ చెబుతున్నారన్నారు. సురేఖ వివరణపై ఎప్పుడు చర్యలు తీసుకుంటామో చెప్పలేమన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె వ్యాఖ్యలపై కొండా సురేఖ వివరణ చూశామని తెలిపారు. "ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాటల వీడియో కూడా పరిశీలించాం.. ఆయన ఇచ్చిన వివరణను సైతం కమిటీ పరిశీలించింది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయంలో ప్రొసీజర్ ప్రకారం వెళ్లాం.. రాజగోపాల్ రెడ్డిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదు.. వ్యాఖ్యలపై సుమోటోగా తీసుకోవాలా? లేదా?అనేది పరిశీలిస్తున్నాం" అని మల్లు రవి ఈ సాయంత్రం మీడియాకు తెలిపారు.

# ఉపాధ్యాయులకు సబ్జెక్టులపై శిక్షణ



**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** మండలంలో స్కూలు కాంప్లెక్స్ ల పరిధిలో శనివారం ఉపాధ్యాయులకు సబ్జెక్టులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

వై రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్లకు ఆన్లైన్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా దాలిపాడు స్కూల్ కాంప్లెక్స్ లో జిపిఎస్ ఉపాధ్యాయులందరూ శిక్షణ కార్యక్రమానికి హాజరైనారు.






## పీజీఆర్ఎస్ సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తాం

**ఆరు నెలల్లో ఫారెస్ట్ క్లియరెన్స్‌కు చర్యలు**

**కలెక్టర్ దినేష్ కుమార్**

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. దేవీపట్నం మండలం తున్నూరు పంచాయతీ పరిధిలోని ఆకూరు నుంచి మామిడివలస గ్రామం వరకు సుమారు 5.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి మంజూరైన పనులకు ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేయాలని తున్నూరు మాజీ సర్పంచ్ సాదాల విజయభాస్కర్ రెడ్డి గత వారం పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు సమర్పించారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్.. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన నేషనల్ పార్క్ నిబంధనలు, అటవీ శాఖ విధివిధానాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఆరు నెలల్లో ఫారెస్ట్ క్లియరెన్స్ పొందేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు రహదారి నిర్మాణానికి సంబంధించిన అంశాలపై మాజీ సర్పంచ్ సాదాల విజయభాస్కర్ రెడ్డి, బచ్చుల బొజ్జి రెడ్డి శనివారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. ప్రజల రాకపోకలకు ఉపయోగకరమైన రహదారి నిర్మాణానికి అవసరమైన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

# పరిశుభ్రమైన పాఠశాలలతోనే ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్

### తాళ్లపూడిలో స్వచ్ఛ ఆంధ్రా -- స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి





**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 22:** పరిశుభ్రత అనేది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన పాఠశాలలు, పరిశుభ్రమైన గ్రామాలు, పరిసరాలు ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం అని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రా -- స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం తాళ్లపూడి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుధ్య కార్మికులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామ పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత ఇంటి నుంచి.. పాఠశాల నుంచి ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు తమ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, తమ ఇళ్లలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ పరిశుభ్రతపై తల్లిదండ్రులకి అవగాహన కల్పించాలని తెలిపారు. తడి, పొడి చెత్తను వేరు చేసి నిర్దేశిత విధానంలో పారవేయడం, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ఆగస్టు2026 సాసా ప్రతిజ్ఞ చేశారు. "నేను నా పాఠశాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాను. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తాను. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కుంటాను. పరిశుభ్రమైన త్రాగునీటిని మాత్రమే వినియోగిస్తాను. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి--పొడి చెత్తను వేరు చేసి సరైన విధంగా పారవేస్తాను. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుతాను. పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తాను. నా పాఠశాల పరిశుభ్రతను కాపాడటంలో ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తాను" అని ప్రతిజ్ఞ చేశారు.

"పరిశుభ్రమైన పాఠశాల -- ఆరోగ్యకరమైన విద్యార్థి -- స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్" అనే లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతామణి, డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు, మహిళలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వెదురు ఉత్పత్తులతో గిరిజన మహిళలకు ఆర్థికాభివృద్ధి

- **3,500 ఎకరాల్లో వెదురు ప్లాంటేషన్‌కు ప్రణాళిక**
- **కలెక్టర్ దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 22:** పోలవరం జిల్లాలో గిరిజన మహిళలు వెదురు ఉత్పత్తుల తయారీ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. శనివారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో అటవీ శాఖ, డీఆర్‌డీఏ, సబ్ డీఎఫ్ఓలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, ఐఎస్‌బీ ప్రతినిధులతో వెదురు ఉత్పత్తుల అభివృద్ధిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులను వెదురు ఉత్పత్తుల తయారీకి ప్రోత్సహించి, వారికి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెదురు ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం ద్వారా గిరిజన మహిళలకు స్థిరమైన ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో వెదురు ఉత్పత్తులపై మహిళలకు అవగాహన కల్పించాలని, సీఎఫ్ఆర్ యాక్షన్ ప్లాన్లను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అరణ్యశ్రీ అభివృద్ధికి సంబంధించి గ్రామసభల్లో తప్పనిసరిగా తీర్మానాలు చేయాలని తెలిపారు. దేవరపల్లి గ్రామంలో అటవీ ఉత్పత్తుల ప్రాసెసింగ్ మిషన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో సుమారు 3,500 ఎకరాల్లో వెదురు ప్లాంటేషన్ చేపట్టేందుకు ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. 12 మండలాల్లో సుమారు 8,507 మంది మహిళా రైతుల ద్వారా ఆరు లక్షల వెదురు మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో చర్చించారు. చింతూరు, మారేడుమిల్లి, రంప మండలాల్లో వెదురు విస్తారంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.

**పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలోని ముసిరిమిల్లి, భూపతిపాలెం, పొల్లూరు జలపాతం తదితర ప్రాంతాలతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి పర్యాటక అభివృద్ధికి వినియోగించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ, పోలీస్, టూరిజం శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలని అన్నారు. పర్యాటక ప్రాంతాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పర్యాటకులకు అవసరమైన మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించేందుకు వినియోగించాలని సూచించారు. ముఖ్యమైన పర్యాటక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఎకో టూరిజం ప్రాంతాల వివరాలను సేకరించి సమర్పించాలని తెలిపారు. రంప జలపాతాన్ని పైలెట్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాల్లో చెత్తాచెదారం వేయకుండా హెచ్చరికలు, అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గిరిజన మహిళలు వెదురు ప్లాంటేషన్,



వెదురు ఉత్పత్తుల ద్వారా మంచి ఆదాయం పొందేలా జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని తెలిపారు. సీఎఫ్ఆర్ ద్వారా వెదురు సాగు చేస్తున్న మహిళలు భవిష్యత్తులో ఆర్థికంగా బలోపేతమై కుటుంబాలను మెరుగ్గా పోషించుకునే అవకాశం ఉందన్నారు. పోలవరం జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఓఎస్డీ జావలి, డీఎఫ్ఓలు శివకుమార్ గంగల్, రవీంద్రనాథ్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఆదిత్య శర్మ, సబ్ డీఎఫ్ఓలు సుబ్బారెడ్డి, అనుష, రాఘవరావు, పీడీ డీఆర్‌డీఏ డా. దాసరి రత్నాకర్ రావు, డీపీఎం దుర్గాప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, నాగచైతన్య, ఫారెస్ట్ రేంజ్ అధికారులు జీవి నానాజీ, ఆజాద్, ఐఎస్‌బీ ప్రతినిధులు, పసంగి, ఆర్ఓఎఫ్ఆర్ కోఆర్డినేటర్ జి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్, స్టీల్ బల్లలు ఏర్పాటు చేసిన అక్కిన కుటుంబం



**పెన్ పవర్, ఉంగుటూరు, ఆగష్టు 23:** నారాయణపురం--ఉండి ఆర్అండ్‌బీ రహదారి మార్గంలోని నారాయణపురం బజారులో కాంట్రాక్టర్, దాత అక్కిన శేషగిరి తన సొంత నిధులతో ఆధునాతనంగా బస్ షెల్టర్‌ను నిర్మించి, అందులో స్టెయిన్‌లెస్ స్టీల్ బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామస్థులు కొనియాడారు.

మాజీ సర్పంచి అక్కిన నాగమణి తన మామయ్య, దివంగత అక్కిన వెంకట్రావు జ్ఞాపకార్థం చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆమె మనుమడు అక్కిన శేష గతంలోనే లక్షలాది రూపాయల సొంత నిధులతో బజారులో బస్ షెల్టర్‌ను నిర్మించారు. తాజాగా శనివారం షెల్టర్‌లో స్టెయిన్‌లెస్ స్టీల్ బెంచీలను ఏర్పాటు చేశారు. త్వరలో మరిన్ని సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజలకు ఉపయోగపడే విధంగా సొంత నిధులతో మౌలిక వసతులు కల్పించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ సభ్యుడు ఎర్రమూతి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గోలి శ్రీనివాసరావు, అనువంశిక వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.53 కోట్లతో భారీ మల్టీ పర్పస్ స్పోర్ట్స్ ఆరీనా-2 పనులు




- **పనులు పరిశీలన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** నగరాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.53 కోట్లతో మూడు దశల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. వీఎల్ పురం పాత లారీ స్టాండ్ వద్ద ఖేలో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఆరీనా-2) పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. వచ్చే ఫిబ్రవరిలో ఆరీనా-2ను ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఆరీనా-2) నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, అనంతరం మీడియాతో మాట్లాడారు.

సమీక్ష సందర్భంగా ఫిబ్రవరి నాటికి ఆరీనా-2ను ప్రారంభించవచ్చునన్నారు. ఈ ప్రాజెక్టు సాకారంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సహకారం అందిస్తున్నారన్నారు. రూ.28 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించనున్న ఆరీనా-1 టెండర్ దశలో ఉందన్నారు. ఆరీనా-2తో పాటు ఆరీనా-1 పనులను సమాంతరంగా చేపడితే 8 నుంచి 9 నెలల్లో పూర్తి చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. మూడో దశలో ఆరీనా-3 నిర్మాణానికి ఖేలో ఇండియా రూ.10 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం వద్ద మంజూరు దశలో ఉన్నాయని తెలిపారు. ఈ నిధుల మంజూరు కోసం ఎంపీ పురందేశ్వరి కృషి చేస్తున్నారని చెప్పారు. ఆరీనా-3కు నిధులు మంజూరైతే మూడు దశలను కలిపి మొత్తం రూ.53 కోట్లతో నగరంలో భారీ మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను పూర్తి చేయనున్నట్లు వివరించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకూడదని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. అధికారులు కూడా నిరంతరం సమీక్షిస్తున్నారని తెలిపారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు సమీపంలో హోటల్ నిర్మాణం చేపట్టే ఆలోచన ఉందని ఎమ్మెల్యే వాసు వెల్లడించారు. భవిష్యత్తులో దక్షిణ భారతదేశంలో జరిగే మేజర్ మీట్స్‌కు నగరం ప్రధాన వేదికగా మారే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ఈ అభివృద్ధి పనులను చిత్తశుద్ధి, నిబద్ధత లేక చేయలేకపోయిందని వ్యాఖ్యానించారు.



# కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్న టీడీపీ శ్రేణులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** రూరల్ నియోజకవర్గంలోని కాతేరు గ్రామంలో మల్లయ్యపేటలో "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు గురువారం ఇంటింటికి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు, ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్ కిరణ్, రూరల్ మండల అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ పాల్గొని ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రవిరామ్ కిరణ్ తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులతో పాటు సంక్షేమ పథకాలు విస్తృతంగా అందుతున్నాయని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి నాయకత్వంలో గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ. 1,736 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చినట్లు రవిరామ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమం కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ప్రభుత్వ పథకాల



ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గంగిన వీరహనుమంత రావు , గంగిన నాని , గంగిన జాహ్నవి , మద్దామణి , కోల్లి వెంకట్రావు, మాడా ఈశ్వరరావు, కాకర్ల మరియాదాసు,వేముల దుర్గప్రసాద్,కాకర్ల.పద్మావతి జీవి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి రామలింగం కి ప్రెస్ క్లబ్ నివాళులు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఆగస్టు22 :** సీనియర్ పాత్రికేయులు స్వర్గీయ దేవులపల్లి రామలింగేశ్వర శర్మ (వెలుగు రామలింగం) అకాల మృతికి చింతిస్తూ ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఆవరణలో శనివారం సంతాప సభ జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతా బాల విజయ సారథి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పాల్గొన్న జర్నలిస్టులు ముందుగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు శైలేంద్ర, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మండేల శ్రీరామమూర్తి, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ గోపి, మాజీ అధ్యక్షులు రామనారాయణ, తదితరులు మాట్లాడారు. రామలింగంతో వారి అనుబంధాన్ని తెలిపారు. పంచుకున్నారు. ఆత్మగౌరవాన్ని కాపాడు కుంటూ జర్నలిజంలో 40 ఏళ్ల ఆయన ప్రస్తానం నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ట్రెజరర్ పురుషోత్తం కుమార్, కార్యవర్గ సభ్యులు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఏపీ నిట్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు నియామకం



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్ ఆగస్టు 22:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) డైరెక్టర్‌గా ఐఐటీ బాంబేలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ఆదేశాల మేరకు కేంద్ర విద్యాశాఖ ఉన్నత విద్యా విభాగం ఆగస్టు 19న నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రొఫెసర్ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఐదేళ్ల వరకు పదవిలో కొనసాగనున్నారు. ప్రొఫెసర్ కృష్ణారావుకు రవాణా వ్యవస్థల ఇంజినీరింగ్, పట్టణ రవాణా ప్రణాళిక రంగాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా బోధన, పరిశోధన అనుభవం ఉంది. ఈయన కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (జేఎన్‌టీయూ) నుంచి 1984లో సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. 1986లో మద్రాస్‌లోని భారతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఐఐటి) నుంచి రవాణా ఇంజినీరింగ్‌లో మాస్టర్స్, పట్టణ రవాణా ప్రణాళికలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 1996లో ఐఐటీ బాంబేలో చేరిన ఈయన సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు. వివిధ కీలక పరిపాలనా బాధ్యతలు నిర్వహించిన ఈయన స్థిరమైన పట్టణాభివృద్ధి, రవాణా ప్రణాళిక, ప్రయాణ ప్రవర్తన నమూనాలు, ట్రాఫిక్ రూపకల్పన, విశ్లేషణ, రహదారి నిర్వహణ తదితర అంశాలపై పరిశోధనలు సాగించారు. ప్రొఫెసర్ కృష్ణారావు పరిశోధన, బోధన రంగాల్లో చేసిన విశేష కృషికిగాను ఐఐటీ బాంబే ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ అవార్డులను 2008, 2012, 2016లో అందుకున్నారు. ఇప్పటివరకు 20 మంది డాక్టరేట్ పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించారు. 100 మందికి పైగా సాంకేతిక విద్యార్థుల పరిశోధనలకు దిశా నిర్దేశం చేశారు. ఈయనకు అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పత్రికలు, సదస్సుల్లో అనేక పరిశోధనా ప్రచురణలు ఉన్నాయి. భారతదేశానికి అనువైన రహదారి సామర్థ్య ప్రమాణాల రూపకల్పనలో ఈయన కీలకంగా పనిచేశారు. ముంబై, నవీ ముంబై, పూణే మెట్రో రైలు వ్యవస్థల మాస్టర్ ప్లాన్ల తయారీలోనూ, ముంబై మహానగర ప్రాంతంలో ప్రతిపాదిత ప్రయాణికుల జల రవాణా వ్యవస్థల ప్రణాళికలోను ప్రొఫెసర్ కృష్ణారావు విశేష సేవలందించారు. ప్రొఫెసర్ కృష్ణారావు ఐఐటి బాంబేలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా, పట్టణ శాస్త్రం, ఇంజనీరింగ్ కేంద్రం అధిపతిగా, అసోసియేటెడ్ డీన్, డీన్, డిప్యూటీ డైరెక్టర్ తదితర ఉన్నత పరిపాలన బాధ్యతలు సైతం సమర్థవంతంగా నిర్వర్తించారు. రవాణా ఇంజనీరింగ్, మౌలిక వసతుల ప్రణాళిక రంగాల్లో విస్తృతమైన విద్యా, పరిశోధనా, పరిపాలనా అనుభవం ఉన్న ప్రొఫెసర్ కృష్ణారావు నియామకం ఏపీ నిట్ అభివృద్ధికి మరింత ఉపయోగపడనుంది. ప్రొఫెసర్ కృష్ణారావు త్వరలోనే ఏపీ నిట్ డైరెక్టర్ గా భాధ్యతలు చేపట్టనున్నారని అధికారులు వివరించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల లో స్వచ్ఛ ఆంధ్ర




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల లో శనివారం పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. ఎస్.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర, పరిపాలన, పారిశుధ్య , భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. యం. ఎస్.. రాజు మాట్లాడుతూ, "పర్యావరణాన్ని రక్షించడం మానవజాతి భవిష్యత్తును రక్షించడమేనని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పారిశుధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదన్నారు. సమన్వయాధికారి డా. వి. సూర్యారావు మాట్లాడుతూ, "ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం" అని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. "పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది" అని పేర్కొన్నారు.

కళాశాల పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు, మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కె. వి. శివప్రసాద్, ప్రొఫెసర్ లు డా. శ్రీనివాస్ నాయక్, డా. రమేష్, డా. శారద, డా. సుశీల, డా. అపర్ణ, డా. స్వర్ణతో పాటు వివిధ విభాగాల అధిపతులు, బోధన , బోధనేతర , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 23:** ఉపాధ్యాయులు తమ విద్యా నైపుణ్యాలు, బోధనా సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకునేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు.

శనివారం గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల సెక్టార్ స్థాయి శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు, వారిలో విద్యా నైపుణ్యాలు, సామర్థ్యాలను సమర్థవంతంగా అభివృద్ధి చేసే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను నేర్చుకుని తరగతి గదుల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను విద్యార్థుల అభ్యసనలో ఉపయోగించినప్పుడే కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-2 టి. మల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, కోర్స్ డైరెక్టర్ సీహెచ్. సత్యవతి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మల్లమ్మదేవి శ్రీరాములు, స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ మడకం వెంకన్న దొర, సీహెచ్. నాగేశ్వరరావు, రోలుపల్లి సత్యనారాయణ, బి. సత్యనారాయణ, జె. చిన్నాలమ్మ, పి. గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



-వి.ఆర్.పురం ఎస్.ఐ.సాధిక్,పోలీసుసిబ్బంది.

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.22** భద్రాచలం,పాల్వంచ,కొత్తగూడెం,పరిసరప్రాంతాల నుండిపాతసామాన్లుకొనడానికి,మరియురహదారులప్రక్కనఉన్నచెత్తలోపనికిరాని, పాతవస్తువులుఏరుకోవడానికి,గుర్తుతెలియని, వ్యక్తులువచ్చి,మీగృహాల వద్దతనిఖీలుచేసిరాత్రిసమయంలోవచ్చిదొంగతనాలు చేయడానికిఅవకాశంఉందని,మండలప్రజలుఅప్రమత్తంగాఉండాలని,వి. ఆర్.పురంఎస్.ఐ.సాధిక్,ఒకప్రకటనలోకోరారు.

మండలంలోనివివిధగ్రామాల్లో అనుమానిత,వ్యక్తులుతిరుగుతున్నట్లయితే,వెంటనే,పోలీసులువారికిసమాచారంఇవ్వాలని, కోరారు.ఎవరైనా కొత్తవ్యక్తులుగానివస్తేవారిపట్లనిఘాఉంచాలని,స్పష్టం చేశారు.

# మళ్లీ అవకాశం వస్తే ఎంపీటీసీలుగా పోటీ చేయండి




**పెన్ పవర్, ఉంగుటూరు, ఆగస్టు 22:** ఇప్పటివరకు ఎంపీటీసీ సభ్యులుగా తమ తమ ప్రాదేశిక నియోజకవర్గాల్లో సేవలందించిన సభ్యులు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం లభిస్తే మరోసారి పోటీ చేసేందుకు ప్రయత్నించాలని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆమె అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. నాచుగుంట పంచాయతీ పరిధిలోని కొత్తగూడెంలో రహదారి వెంబడి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. నిబంధనల ప్రకారం పంచాయతీ నుంచి డబ్బులు చెల్లిస్తే విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని గొల్లగూడెం ఏఈ తలారి వేణు తెలిపారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సాధారణ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేబ్రోలు పీహెచ్‌సీ వైద్యుడు శ్రావణ్‌రెడ్డి సూచించారు. రెండు, మూడు రోజుల పాటు వైరల్ జ్వరాలతో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని, ప్రజలకు ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని ఎంపీటీసీలను కోరారు. జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య కార్యకర్తలకు సమాచారం అందించి, అవసరమైతే పీహెచ్‌సీలో వైద్య సేవలు పొందేలా ప్రజలకు సూచించాలని తెలిపారు.

# అర్చకుని పరామర్శించిన గడ్డమణుగు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 22;** జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన శివాలయం అర్చకులు కోట ప్రభాకర శర్మ కారు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నేత, మాజీ జడ్పిటిసి, ద్వారకాతిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు గడ్డమణుగు రవికుమార్, జంగారెడ్డిగూడెం జడ్పిటిసి పోల్నాటి బాబ్జితో కలిసి శనివారం ప్రభాకర శర్మను పరామర్శించారు.

ప్రమాదంలో ప్రభాకర శర్మ స్వల్ప గాయాలతో బయటపడటం అదృష్టకరమని రవికుమార్, బాబ్జి పేర్కొన్నారు. మహాశివుని కృపతో ఆయనకు ప్రాణాపాయం తప్పిందని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈయనతో పాటు స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్ఞానజ్యోతి ఇయర్ 2ఽ3 లో ఫేజ్ 2 లో నాలుగవ రోజు ట్రైనింగ్ క్లాస్ లు





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 22.** తాడేపల్లిగూడెం మునిసిపలిటీ కి చెందిన 60 మంది అంగన్వాడీ కార్యకర్తలకు అనగా శనివారం తాడేపల్లిగూడెం జెడ్ పి హై స్కూల్ నందు జ్ఞానజ్యోతి ఇయర్ 2ఽ3 లో ఫేజ్ 2 లో నాలుగవ రోజు ట్రైనింగ్ క్లాస్ లు సి డి పి ఓ టి ఎల్ సరస్వతి నిర్వహించరు. . ఈ శిక్షణ కార్యక్రమం లో సమ్మిళిత విద్య బోధన గురించి వైకల్యాలు మొదలగు విషయాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సి హెచ్ కె దుర్గ భవాని, కె విశాలాక్షి, డి ఆర్ పి స్ జి రఘు, మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు రెండో విడత జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు



**పెన్ పవర్, ఉంగుటూరు --- ఆగష్టు 22:**ఉంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండో విడత జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు శనివారం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని డివైఈఓ, ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారిణి నిమ్మగడ్డ రవీంద్ర భారతి సందర్శించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారులకు ఫౌండేషన్ స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, కేంద్రాలపై నమ్మకం పెంచే విధంగా పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ విమల, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శ్రీలక్ష్మి, శారదామణి, కె.ఆర్.పి. ఫరిదాబేగం, రిసోర్స్ పర్సన్లు ప్రేమ్‌కుమార్, కమల్‌కుమార్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రంపయర్రంపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన షేక్ మగ్దూం రఫీ




**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 22:–** తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మగ్దూం రఫీ ఆర్థిక సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచినీటి సమస్యను గుర్తించి పరిస్కరించారు. షేక్ మగ్దూం రఫీ తన సొంత డబ్బులు వెచ్చించి వేయించిన మంచినీటి కుళాయిలు ను తెలుగుదేశం పార్టీ నాయకులు సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మంచినీటి కుళాయిలు ఓపెన్ చేయటం జరిగింది. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు సత్యం వెంకటేశ్వరరావు (పెద్దబ్బులు)నారా ప్రసాద్,తాజా మాజీ సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు కె అబ్బులు,ఉపాధ్యాయలు పెడిరెడ్ల రాజు,కె లక్ష్మీ నారాయణ,డి కిరణ్ బాబు,పీడీ రామకృష్ణ,పి సుబ్బారావు మొదలగువారు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సమరిటన్స్ ఫర్ ది నేషన్ తోడ్పాటు






**చింతూరు, పన్ పవర్ ఆగస్టు 22:** గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో సమరిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలం లచ్చిగూడెం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను రూ.2 లక్షల వ్యయంతో పునరుద్ధరించారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రెండు మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ పనులు, తరగతి గదుల మరమ్మతులు, పెయింటింగ్‌తో పాటు విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా గోడలపై విద్యా సంబంధిత చిత్రలేఖనాలు ఏర్పాటు చేశారు. దీంతో పాఠశాలకు మరింత ఆకర్షణీయమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కీర్తి, గ్రామస్థులు, సమరిటన్స్ ఫర్ ది నేషన్ వ్యవస్థాపకులు పి. రామ్ కుమార్, సంస్థ బృంద సభ్యులు దామోదర్, చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పి. రామ్ కుమార్ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తుకు మంచి విద్యా వాతావరణం బలమైన పునాది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడవచ్చు. ఈ లక్ష్యంతో మా సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంది అని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా సౌకర్యాల అభివృద్ధికి సమరిటన్స్ ఫర్ ది నేషన్ చేస్తున్న కృషిని గ్రామస్థులు అభినందించారు.

## గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి, మెరుగైన ఉపాధి మాలక్ష్యం: ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. ఆగస్టు 22:**గ్రామాలలో సమగ్ర అభివృద్ధి, ప్రజలకు ఉన్నత జీవన ప్రమాణాలకోసం మెరుగైన ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం, మౌంజిపాడు గ్రామంలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. పి4 కార్యక్రమంలో, దాతల సహకారంతో రూ.5లక్షలతో అభివృద్ధి చేసిన స్వర్ణ గ్రామ కార్యాలయం, అంగన్వాడీ పాఠశాలను ప్రారంభించారు.జల జీవన్ మిషన్‌లో రూ.64 లక్షల వ్యయంతో నిర్మించిన ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్, పైప్‌లైన్ లను ప్రజలకు అంకితం చేశారు. రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మైక్రో ఫిల్టర్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. గ్రామంలోని యువత, పెద్దలు కొందరు రాజకీయ నాయకుల మాయమాటలను, దుష్ప్రచారాన్ని నమ్మకుండా వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. గ్రామస్థులు పరస్పరం సహకరించుకునే మంచి సంస్కృతిని

పరిరక్షించుకోవాలని అన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ పెద్దలు, దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెయింటింగ్, కూలి పనులు చేసుకునే వారు తమకు వచ్చిన కూలి నుంచి రూ.1,000లను సైతం గ్రామాభివృద్ధికి విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. మౌంజీ పాడు గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇప్పటివరకు రూ.2.07 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. మరో రూ.40 లక్షల విలువైన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రూ.14.16 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శాంక్షన్ వచ్చిందని, అవి టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు. గ్రామంలోని అన్ని రోడ్ల అభివృద్ధితో పాటు పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులసంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లపై దృష్టి పెట్టారని , మంత్రి నారా లోకేష్ ఉన్నత విద్యా ప్రమాణాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు త్వరలో పూర్తవుతుందని అన్నారు. గత వైసిపి అవినీతి, అసమర్థత పాలనతో రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెట్టడంతో పాటు పరిపాలనా వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. మద్యం, ఇసుక, గ్రామాల్లో దోపిడీ జరిగిందని విమర్శించారు. రాజకీయ నిరుద్యోగులు పనిలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. కొందరు అమాయకత్వంతో ఇంకా వైసిపి జెండాలు మోస్తున్నారని, వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. గ్రామానికి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గోకవరం అధికారులరా మీ పరిపాలనకు హ్యాట్సాఫ్.. ఐదు కుటుంబాలకు దారి చూపండి




- కోర్ట్ ఆదేశాలు దిక్కరించి ఫెన్సిన్ ఆ....
- లేని కోర్టు ఆదేశాలు చూపిస్తూన్న జిల్లా పంచాయతీ అధికారులు.
- సూపరో సూపర్....బదిరెడ్డి రెడ్డియ్య ఆవేదన.






**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 22:–**తమ ఇంటికి వెళ్లేందు కు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అదే గ్రామానికి చెందిన బదిరెడ్డి రెడ్డియ్య అలియాస్ రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని ఆరోపిస్తూ మీడియాను ఆశ్రయించారు దిగోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బదిరెడ్డి రాంబాబు మాట్లాడుతూ గోకవరం అధికారులరా మీ పరిపాలనకు హ్యాట్సాఫ్. ఐదు కుటుంబాలకు దారి చూపండి కోర్ట్ ఆదేశాలు దిక్కరించి ఫెన్సిన్ ఆ....లేని హైకోర్టు ఆదేశాలు చూపిస్తూన్న జిల్లా పంచాయతీ అధికారులు ఎండర్స్మెంట్ సూపరో సూపర్....బదిరెడ్డి రెడ్డియ్య ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారుల తీరును ఎండ గట్టారు.తంటికొండ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే మార్గం ఆక్రమణకు గురైందని, వెంటనే ఆక్రమణ తొలగించి ఐదు కుటుంబాలకు రాకపోకలకు దారి కల్పించాలని కోరారు మంచినీటి చెరువుకు సంబంధించిన స్థలంలో ఆక్రమణ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు.ఒక వ్యక్తి పలుకుబడితోనే జరుగుతుంది అని గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకుండా నీరుగార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టు తీర్పులు తనకు అనుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రాంబాబు తెలిపారు. నకిలీ పత్రాలతో ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఇందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

ఐదు కుటుంబాల రాకపోకలకు మార్గం కల్పించేలా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని రాంబాబు కోరారు. ఈ అధికారుల దౌర్జన్యం పై కోర్ట్ దిక్కారంగా పరిగనించి పిటిషన్ వేస్తానని బదిరెడ్డి రెడ్డియ్య అన్నారు. అసలు ఆ భూమి ఎవరిది? ఆ భూమి సర్వే నెంబర్ ఎంత వారికి ఆ భూమి ఎలా వచ్చింది ? ఇప్పుడు ఎవరు స్వాధీనంలో ఉంది దీనికి సంబంధించి మొత్తం రికార్డ్ అంతా నా దగ్గర ఉందని 100 గజాల స్థలాన్ని 196 గజాలుగా ఎలా చూపిస్తున్నారని ఈ అధికారులకు అర్థం కావడం లేదా అంటూ ఆయన ప్రశ్నించాడు. ఇది ప్రభుత్వ భూమి అనే గతంలో మండల సర్వే స్పష్టంగా సర్వే చేసి ఎఫ్ఎం తో సహా రిపోర్టు ఇచ్చాడని దాన్ని చూపిస్తున్న ప్రస్తుత అధికారులు మాకు ఆ రిపోర్టు లతో సంబంధం లేదు మా ఇష్టం వచ్చినట్లు చేస్తామంటూ దౌర్జన్యంగా పోలీసులను పెట్టి ఆక్రమణ దారులకు వత్తాసు పలకడం ఏమిటని ఆయన ప్రశ్నించ్చాడు. రెవెన్యూ అధికారులకు ఇది రెవిన్యూ భూమా యాజమాన్యపు బొమ్మ పంచాయితీ భూమా నీటిపారుదల శాఖ భూమా అనేది తెలియజేయాలి కదా అలాంటి వ్యక్తులు ఏం చేస్తున్నారని రెండు పర్యాయాలు కోట్లు తమకు అనుకూలంగా తీర్పులు ఇచ్చిన ఆ తీర్పును లెక్కచేయకుండా జిల్లా పంచాయతీ అధికారులు తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వడం పైన కూడా కోర్టుదిక్కర నేరంగా పరిగణించాలని హైకోర్టు ఆదేశాలు అన్నట్లు తప్పుడు రిపోర్టు చూపిస్తున్నట్లు అనుమానంగా ఉందని ఈ అనుమానం అవునా కాదా అనేది హైకోర్టులోనే నిర్ధారణ చేసుకుంటానని ఒకవేళ అది తప్పుడు రిపోర్టు అయితే అలాంటి రిపోర్ట్ ఇచ్చిన అధికారుల్ని సస్పెండ్ చేయాలని ఒకవేళ నేను వాదిస్తున్న వాదనలో తప్పు ఉంటే నాకు ఇక్కడ ఉన్న జిరాయితీ భూమిని కూడా ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధమని సవాలు విసిరాడు.

## బీసీలను కించపరిచిన దాడిశెట్టి రాజా క్షమాపణ చెప్పాలి

**ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఆగస్టు 22:**వైసిపి నాయకుడు రాజా దాడిశెట్టి రాజా బీసీలపై అనుచితంగా మాట్లాడి కించపరిచిన విధానంపై బీసీలకు క్షమాపణ చెప్పాలని

ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బి సి నాయకులు అంకం గోపి, మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, మరి కుర్తి రవి యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా అంకం గోపి మాట్లాడుతూ , రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బీసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా దాడిశెట్టి రాజా మాట్లాడాన్ని ఖండిస్తున్నామన్నారు. నిన్న మొన్నటి వరకు కొల్లి మురళి, కొల్లి శ్రీను, కుటుంబాలను అనుచరులుగా తెప్పించుకొని చేసుకొని లబ్ధి పొందిన రాజా రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదుగుతున్న వారిపై అనుచితంగా మాట్లాడటం సరికాదన్నారు. దాడిశెట్టి బేషరత్తుగా కొల్లి మురళి కుటుంబానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద ఎత్తున బీసీలు ఉద్యమానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు. నరేష్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి లో ఉన్నంతకాలం కొల్లి మురళి కుటుంబానికి దాడిశెట్టి రాజాకు సత్సంబంధాలు ఉండేవని ఇటీవల స్వతంత్రంగా కొల్లి మురళి మాజీ ముఖ్యమంత్రి జగన్ కలవడం తో దాడిశెట్టి రాజా అతనిపై కక్ష పెంచుకొని అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో బీసీల పట్ల రాజాకు గౌరవభావం లేదని కొల్లి మురళి కుటుంబానికి క్షమాపణ చెప్పకపోతే వచ్చే ఎన్నికల్లో రాజాకు బీసీలు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఒకటి రెండు రోజుల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం తలపెడతామన్నారు.

రవి యాదవ్ మాట్లాడుతూ రాజకీయాల్లో కులమతాలతీతంగా వ్యవహరించాల్సిన దాడిశెట్టి రాజా ఒక బీసీ సామాజిక వర్గం పట్ల అనుచితంగా మాట్లాడటం బీసీల మనోభావాలు మనోభావాలు




దెబ్బతిన్నాయన్నారు. క్షమాపణ చెప్పాలని లేదంటే దాడిశెట్టి ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కందిరెల్లి సత్యనారాయణ , సూరారపు శ్రీను, కందిరెల్లి సత్తిబాబు, కొత్తల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి- న్యాయమూర్తి ఎన్ రెడ్డి ప్రసన్న




**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు,22:** మహిళలు, చిన్నారులకు పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్, ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ ఆఫ్ జువెనల్ జస్టిస్ బోర్డ్, మెజిస్ట్రేట్ ఎన్. రెడ్డి ప్రసన్న, ధవలేశ్వరం ఎస్సై బి హరిబాబు తెలిపారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ధవలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధి కలెక్టరేట్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో బాలికలకు బాలల చట్టాలు, పోక్సో, ఇతర చట్టాలుపై అవగాహన కల్పించారు. చదువుకునే దశలో పిల్లలు పాటించవలసిన నియమాలు, అపరిచిత వ్యక్తులతో పిల్లలు ప్రవర్తించవలసిన తీరు, ఈవ్‌టీజింగ్, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. పీర్ ప్రెజర్‌కు లోను కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చిన్నారుల భద్రత, వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం వంటి పలు అంశాలపై అవగాహన నిర్వహించారు. వేధింపులు, ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల దృష్టికి తీసుకురావాలని, విద్య భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని, చిన్నారులు సురక్షితంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని ధవలేశ్వరం ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, శక్తి టీమ్ సిబ్బందితో పాటు సుమారు మూడు వందల మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# అడ్డతీగల సి.హెచ్. సి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం...






**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు22:**రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు, అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులు, సిబ్బంది అందరూ కలిసి పరిశుభ్రతపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేసారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి, మొక్కలకు నీరు పోసి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని కోరారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే మా లక్ష్యమని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, నర్సులు మరియు ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు.

## నిరుపేద కుటుంబానికి మానవత సాయం



**పెన్ పవర్, ఉంగుటూరు, ఆగస్టు 22**
చేబ్రోలుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఆదూరి రామదాసుకు మానవత ఉంగుటూరు సంస్థ తరపున వైద్య ఖర్చుల నిమిత్తం రూ.11 వేల ఆర్థిక సాయం అందించారు. మానవత సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ అధ్యక్షుడు దొంతల విజయ్‌కుమార్ తెలిపారు. మానవత రాష్ట్ర విస్తరణ కమిటీ చైర్మన్ సాగిరాజు జానకీరామరాజు చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పుప్పాల గోపి, అడపా శ్రీనివాస్, శీతాల సత్యనారాయణ, రాజాని సతీష్, గంజి రవి, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, బొమ్మిడి అప్పారావు, పాతూరి వంశీ, మంద జయలక్ష్మి, కర్ణాటి నాగేంద్ర, పుత్సకాయల విష్ణుమూర్తి, గురివెల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణలో ఆటలతో విద్యాబోధనకు ప్రాధాన్యం





**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 22:** అంగన్వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ఆటల ద్వారా విద్యాబోధన అందించడం ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి బాటలు వేయవచ్చని సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి అన్నారు. గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ భాలికున్నత పాఠశాల లో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు అంగన్వాడీ టీచర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి మాట్లాడుతూ, చిన్నారుల ప్రారంభ దశలోనే వారికి సరైన విద్యా పునాదులు కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. పిల్లలకు పాఠాలను కేవలం బోధించడం కాకుండా ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, వివిధ కార్యకలాపాల ద్వారా నేర్పించినప్పుడు వారు ఆనందంగా నేర్చుకుంటారని తెలిపారు. ఆటల ఆధారిత విద్య ద్వారా పిల్లల్లో భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, శారీరక మరియు సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. ప్రతి చిన్నారి ప్రత్యేకమైన సామర్థ్యాలను కలిగి ఉంటారని, వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే విధంగా అంగన్వాడీ టీచర్లు బోధనా పద్ధతులను రూపొందించుకోవాలని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆహ్లాదకరమైన అభ్యసన వాతావరణంగా ఉండాలని, పిల్లలు ఆసక్తిగా కేంద్రాలకు వచ్చేలా సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా ఆటల ద్వారా విద్యాబోధన చేసే విధానాలను అంగన్వాడీ టీచర్లకు ఆచరణాత్మకంగా వివరించారు. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక, భాషా మరియు జ్ఞానాత్మక అభివృద్ధికి ఇటువంటి శిక్షణలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి--2 టి. మల్లేశ్వరరావు, సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్లు కుమారి, సీత, డీఆర్‌పీలు శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రిసార్టుల్లో ఆకస్మిక తనిఖీలు.. నిబంధనలు పాటించాలి



ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** రిసార్టులు, రెసిడెన్సీలలో మద్యం వినియోగానికి సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రంపచోడవరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ సూచించారు. డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు శనివారం రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మారేడుమిల్లి, రంపచోడవరం మండలాల్లో ఉన్న వివిధ రిసార్టులు, రెసిడెన్సీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిసార్టుల్లో పార్టీలు, ఈవెంట్లు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా సంబంధిత ఈవెంట్ పర్మిట్ తీసుకోవాల్సి ఉంటుందని యాజమాన్యాలకు అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ రిసార్టుల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా రిసార్టుల పరిధిలో ప్రమాదకరమైన వాగులు, కాలువలు ఉన్న ప్రాంతాల్లో 'ప్రమాదం' సూచించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యాటకులు ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా స్వీయ నియంత్రణ పాటించేలా వారికి అవగాహన కల్పించాలని రిసార్టుల యాజమాన్యాలను కోరారు. తనిఖీల్లో భాగంగా ప్రస్తుతం ఏ రిసార్టులోనూ మద్యం సంబంధిత అక్రమ లేదా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించలేదని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రంపచోడవరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్తో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నెల్లిపూడి లో లో ఎమ్మెల్యే శిరీష దేవి పర్యటన

**బుడ్డిగ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో తెదేపాలో భారీ చేరికలు**

**గంగవరం, పెన్ పవర్ ఆగస్టు 23:** గంగవరం మండలంలో ఎమ్మెల్యే శిరీషా దేవి ఆదివారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నెల్లిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సీఆర్ఎల్‌టీ ఫౌండేషన్ చైర్మన్ బుడ్డిగ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం నెల్లిపూడిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించనున్నారు. అనంతరం సతీష్ గౌడ్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో పలువురు నాయకులు, కార్యకర్తలతో పాటు నెల్లిపూడికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. వారందరికీ ఎమ్మెల్యే శిరీషా దేవి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించనున్నారు. అనంతరం మధ్యాహ్నం బుడ్డిగ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, 'రెండేళ్ల నమ్మకం--తెదేపా' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శనివారం బుడ్డిగ సతీష్ గౌడ్‌తో పాటు తెదేపా నాయకులు పాము అర్జున్, కనిగిరి రాంబాబు, పల్లాల వెంకటరెడ్డి, డి. భానుప్రకాష్, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఎం. శివ తదితరులు పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

## రియల్,ఎస్టేట్,మాఫియాకు చెందినవ్యక్తులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలి.

- వి.ఆర్.పురంఏపీయూడబ్ల్యూజే పాత్రికేయులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.22:** రియల్,ఎస్టేట్,మాఫియాకుచెందినవ్యక్తులపై,చట్టపర మైనచర్యలుతీసుకోవాలని,వి.ఆర్.పురం ఏపీయూడబ్ల్యూజే,పాత్రికేయులుప్రభుత్వాన్నికోరారు. విజయనగరంజిల్లాపూసపాటివేగ,మండలానికి చెందినవిశాలాంధ్ర,విలేఖరిపందిరిపల్లి,గోవిందపై ఇటీవలజరిగిన,రియల్,ఎస్టేట్,మాఫియాకుచెంది నవ్యక్తులుదాడికి,పాల్పడినఘటనపై,వి.ఆర్.పురం ఏపీయూడబ్ల్యూజే,పాత్రికేయులబృందంతీవ్రంగాఖం డించారు.విశాలాంధ్ర(విలేఖరి) గోవిందపైజరిగినదాడి ని,ఖండిస్తూ శనివారంపాత్రికేయులబృందం,స్థానిక ఎస్.ఐ.షేక్ సాదిక్,కుసమస్యల తోకూడినవినతి పత్రాన్నిఅందజేశారు.ఈసందర్భంగా ఏపీయూడబ్ల్యూజే,పోలవరం జిల్లాఉపాధ్యక్షులుమసకపల్లి, సత్తిబాబు మాట్లాడుతూ ప్రజాసమస్యలను,వెలు గులోకితీసుకురావడంతోపాటు,అక్రమకార్యకలాపాలను,ప్రశ్నిస్తున్నగోవిందపై,రియల్,ఎస్టేట్,మాఫి యాకుచెందినవ్యక్తులుదాడిచేయడం,పాత్రికేయు లస్వేచ్ఛకు,భద్రతకువిఘాతంకలిగించే,చర్యగాభావి స్తున్నామని,స్పష్టం చేశారు.ఈఘటనపైసమగ్ర,దర్యా ప్తుజరిపి,దాడికిపాల్పడినవ్యక్తులనుగుర్తించివారిపై,చట్టపరంగాకఠినచర్యలుతీసుకోవాలని,కోరారు.భవి ష్యత్తులోజర్నలిస్టులపై,ఎలాంటిదాడులు,పునరావృ తంకాకుండాతగిన,భద్రతచర్యలుచేపట్టాలని,ప్రభుత్వాన్నికోరారు.ఈకార్యక్రమంలోనాగేంద్రబాబు,(ప్రజాజ్యోతి)రమేష్,(సాక్షి) వల్లిసుందరం(ఆంధ్రప్రభ) కప్పలకృపారావు(ఈమాట)విజయరాజు(ఆంధ్రసింహం)తదితరులుపాల్గొన్నారు.

## 516 జాతీయ రహదారిపై వీరభద్రపురం సమీపంలో రోడ్డు ప్రమాదం.. ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్...



**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు 22:**అడ్డతీగల మండలం వీరంపాలెం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు రాజవొమ్మంగి మండలం అమ్మిరేకుల గ్రామానికి ఒక శుభకార్యం నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా, శనివారం అడ్డతీగల మండలం వీరభద్రపురం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారి 516పై ప్రయాణిస్తున్న ఆటోను వీరభద్రపురం జంక్షన్ లో ట్రాక్టర్ ఒక్కసారిగా వచ్చి ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 12 మందిలో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో లోతా. లక్ష్మీ, బచ్చల .చంటమ్మ, పేరు. కాంతమ్మ, రేవుల. ఈశ్వరమ్మ గాయపడ్డారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను బయటకు తీసి, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న 108 వాహనంలో గాయపడిన నలుగురిని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వారికి అత్యవసర చికిత్స అందించారు. రోడ్డు సేఫ్టీ బోర్డు చాతికి తగలడంతో లోతా. లక్ష్మి 55 ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై అడ్డతీగల పోలీసులు ఎస్సై బి. వినోద్ వారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదంపై ఆరా తీశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి .వినోద్ తెలిపారు.

## చిన్నారుల్లో వైకల్యాలను తొలిదశలోనే గుర్తించాలి: సీడీపీవో క్రాంతికుమారి....



**అడ్డతీగల, పెన్ పవర్,ఆగస్టు 22:**చిన్నారులలో శారీరక, మానసిక వైకల్యాలను చిన్న వయసులోనే గుర్తించి, తగిన చికిత్స ప్రత్యేక శిక్షణ అందిస్తే వారి ఆరోగ్యం, అభివృద్ధిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని, అడ్డతీగల సీడీపీవో క్రాంతికుమారి అన్నారు. అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంగన్వాడీ కార్యకర్తలకు పిల్లల్లో వైకల్యాల గుర్తింపు, నవచేతన, ఆదర్శశీల అంశాలు, సమ్మిళిత విద్య ప్రాముఖ్యతపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీడీపీవో క్రాంతికుమారి మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదల దశలో కనిపించే శారీరక, మానసిక, అభ్యాస సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తొలిదశలోనే గుర్తించడం ఎంతో ముఖ్యమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని పిల్లలను నిరంతరం పరిశీలిస్తూ, వారి అభివృద్ధిలో ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమ్మిళిత విద్య ద్వారా వైకల్యం ఉన్న పిల్లలకు ఇతర పిల్లలతో సమానంగా విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు తగిన కృషి చేయాలని తెలిపారు.

శిక్షణ కార్యక్రమంలో పిల్లల్లో వివిధ రకాల వైకల్యాలను గుర్తించే విధానం, ప్రారంభ దశలో తీసుకోవాల్సిన చర్యలు, సమ్మిళిత విద్య ద్వారా అందించాల్సిన సహకారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి ఆర్ పి లు మురళి మాస్టర్, జగదీష్ మాస్టర్, ఈశ్వరరావు మాస్టర్, సతీష్ కుమార్ రెడ్డి మాస్టర్, ఐ సి డి ఎస్ సూపర్‌వైజర్లు పి. అరుణలత, సీహెచ్. బాపనమ్మ, బి. స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# పోలవరం జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం





- పర్యాటక ప్రాంతాల్లో భద్రత, మౌలిక వసతులకు ప్రాధాన్యం
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 22:** పోలవరం జిల్లాలోని ప్రకృతి అందాలు, అటవీ ప్రాంతాలు, జల వనరులు, చారిత్రక మరియు పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను అభివృద్ధి చేసి జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం రంపచోడవరం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న అవకాశాలు, చేపట్టాల్సిన కార్యాచరణ, పర్యాటకుల భద్రత, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించి ట్రెక్స్ అండ్ ట్రైల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రకృతి ప్రేమికులు, సాహస పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల వివరాలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రత్యేకంగా సోషల్ మీడియా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు టెంట్ సైట్స్ ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించి, పర్యాటకుల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

### భద్రతకు అత్యధిక ప్రాధాన్యం

జిల్లాలోని జలపాతాలు, ఇతర పర్యాటక ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జలపాతాల వద్ద పర్యాటకులకు మరుగుదొడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని, ప్రతి పర్యాటక ప్రాంతానికి ఒక అధికారిని నియమించి పర్యవేక్షణ బాధ్యత అప్పగించాలని సూచించారు.

భూపతిపాలెం బోటింగ్‌కు సంబంధించి అవసరమైన అనుమతులు, భద్రతా ప్రమాణాలు, సంబంధిత శాఖల సమన్వయంపై సమావేశంలో చర్చించారు. బోటింగ్ కార్యకలాపాలు నిబంధనలకు అనుగుణంగా, పర్యాటకుల భద్రతకు ఎలాంటి రాజీ లేకుండా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పాపికొండల నేషనల్ పార్కు పరిధిలోని సుందర ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలను ఒకే సమగ్ర ప్రణాళిక కింద అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు

పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా స్థానికంగా ఉన్న గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల నిర్వహణకు మండల స్థాయిలో కౌన్సిల్ కమిటీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. బోటింగ్ పాయింట్లు ఉన్న మండలాల్లో ప్రతిరోజూ ఎంతమంది పర్యాటకులు వస్తున్నారు, బోటింగ్ ద్వారా ఎంత ఆదాయం సమకూరుతోంది, ఆ నిధులను ఏ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బోటింగ్ పాయింట్ల ద్వారా సమకూరే నిధులను జిల్లా టూరిజం కౌన్సిల్ పరిధిలోకి తీసుకువచ్చి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు.

### పర్యాటక ప్రాంతాల మ్యాపింగ్

జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలను మ్యాపింగ్ చేస్తున్నామని తెలిపారు. జలపాతాల వద్ద పర్యాటకుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగే అవకాశం ఉన్నందున పర్యాటకులు జలపాతాల్లోకి దిగకుండా, సెల్ఫీల కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, పురాతన శివాలయాలు, మారుమూల ప్రాంతాలకు రహదారుల అభివృద్ధి కోసం అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

పర్యాటకుల భద్రత, టూరిజం అభివృద్ధిపై ఓఎస్డీ జావలి, రంపచోడవరం డీఎఫ్ఓ శివకుమార్ గంగల్, చింతూరు డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డితో అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఆదిత్య శర్మ, ఎస్‌డీఎఫ్ఓ శ్రీనివాసరావు, సబ్ డీఎఫ్ఓలు అనుష, సుబ్బారెడ్డి, కె.వి.ఎస్. రాఘవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, నాగచైతన్య, తహసీల్దారులు సీహెచ్. బాలాజీ, కరక సత్యనారాయణ, అమ్మాజీ, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్మూర్తి, ఎంపీడీవోలు ప్రసాద్, సాల్మన్ రాజ్, టూరిజం రీజనల్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్. మూర్తి, పి. రమేష్, అటవీ శాఖ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# పంచాయితీలకు అధిక భారమైన పగటి పూట విద్యుత్ వెలుగులు

పట్టించుకోని స్వర్ణ గ్రామ సిబ్బంది





**వై రామవరం, పెన్ పవర్, ఆగస్ట్ 22 :** మండలంలో ప్రతి పంచాయితీలో పగటిపూట విద్యుత్ వెలుగులు వరజిమ్ముతూ పంచాయతీలకు అధిక భారం అవుతున్నాయని, వీటిని నిరోధించవలసిన స్వర్ణ గ్రామ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రతి పంచాయతీ లో విద్యుత్ బిల్లుల బకాయిలు వేలాది రూపాయలు ఉంటున్నాయని, పంచాయితీలకు వచ్చే ఆదాయం కన్నా విద్యుత్ బకాయిలే ఎక్కువగా ఉంటున్నాయని స్థానికులు అంటున్నారు. ప్రతి స్వర్ణ గ్రామంలో విద్యుత్తు లైన్మెన్లు ఉన్నారని, పగటిపూట విద్యుత్ వెలుగులు విర జిమ్ముతున్న పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. 24 గంటలు విద్యుత్ బల్బులు వెలుగుతూ ఉండడంతో త్వరగా పాడైపోతున్నాయని స్థానికులు అంటున్నారు. పగటిపూట పంచాయతీలలో వివిధ గ్రామాలలో వెలుగుతున్న విద్యుత్ దీపాలను నిరోధించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికుల కోరుచున్నారు.ద

# అడ్డతీగలజెడ్.పిహైస్కూల్లోఉపాధ్యాయులకు క్లస్టర్ శిక్షణ.. ఎంఈఓ శ్రీనివాసరావు...



**అడ్డతీగల ,పెన్ పవర్, ఆగస్టు 22:** అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ లో ఉపాధ్యాయులకు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించినట్లు అడ్డతీగల ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న నాలుగు కాంప్లెక్స్ సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు మొదటి విడతగా 72 మంది హాజరు కావలసి ఉండగా 69 మంది ఉపాధ్యాయులు ట్రైనింగ్ నకు హాజరైనట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

మరియు వివిధ స్కూల్లో పనిచేస్తున్న సబ్జెక్టు ఉపాధ్యాయులు గణితము ,సోషల్ ,బయాలజీ ,బయోలాజికల్ సైన్స్ ,ఫిజికల్ సైన్స్ ,ఉపాధ్యాయులు రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ నకు 81 మంది ఉపాధ్యాయులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

ఎన్రోల్మెంట్ డ్రైవ్ ,విద్యార్థుల హాజరు ,గత సంవత్సరం పరీక్షల రిజల్ట్ ,కరి కులం ,ట్రస్ట్ బుక్స్ చేంజెస్ ,సిలబస్ కంప్లీట్, బోధనలో లో నైపుణ్యాలు,

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా .లోకేష్ విద్యపై సూచనలు సలహాలు కాంప్లెక్స్ బలోపేతంపై అభిప్రాయం ఉపాధ్యాయులతో చర్చ, మొదలైన అంశాలు అజెండాగా కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో పి. శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి మరియు బి .వెంకటలక్ష్మి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. దీనికి మండల రిసోర్స్ పర్సన్స్ మరియు సిఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** పోలవరం జిల్లాలోని ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రంపచోడవరం పట్టణంలోని సాయినగర్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీ, పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ కె. దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణాలు, గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రధాన రహదారులకు ఇరువైపులా చెత్తాచెదారం లేకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. పోలవరం జిల్లాను చెత్త రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, పాత ఇనుము, అట్టలు, ఇతర పునర్వినియోగ వస్తువులను సేకరించడం వల్ల గ్రామాలు, పట్టణాల్లో పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ రథాలను ప్రతి గ్రామంలో విస్తృతంగా వినియోగించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనకు స్వస్తి పలికి ప్రతి ఇంటిలో, సామూహిక ప్రాంతాల్లో మరుగుదొడ్లను వినియోగించాలని ఆయన సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాల కారణంగా మలేరియా కేసులు గణనీయంగా తగ్గాయని కలెక్టర్ పేర్కొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దోమల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి నెల మూడవ శనివారం అన్ని మండలాల్లో స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.

ఆరోగ్యకరమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వచ్ఛతను పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్రపై అధికారులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.

చీపురు పట్టిన కలెక్టర్.. మొక్కలు నాటిన అతిథులు

కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు స్వయంగా చీపుర్లు పట్టి ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించారు. రోడ్డు మధ్యలోని డివైడర్లలో పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ప్రజలతో కలిసి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, ఐసీడీఎస్ పీడీ కె. ఉమా, వైస్ ఎంపీపీ కె. బాలకృష్ణ, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్య ప్రకాష్ రావు, మండల విద్యాశాఖ అధికారి



శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, ఏపీఎం శ్రీరామ్, స్థానిక నాయకులు అడబాల బాపిరాజు, వై. నిరంజని దేవి, పండ చెల్లన్న దొర, పీఆర్పీ శ్రీను, అనంత మోహన్, బుద్ద వెంకన్న బాబు, షేక్ చోటు, కారం సురేష్, బాపన్న దొర, పృథ్వి, సారపు తమ్మన్న దొర, రమణ తదితరులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి- సీఐ గజేంద్ర కుమార్




**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని అడ్డతీగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. గజేంద్ర కుమార్ సూచించారు. గంగవరం వారపు సంతలో శనివారం గంగవరం ఎస్సై వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ గజేంద్ర కుమార్ మాట్లాడుతూ మహిళలు తమ భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని, ఇబ్బందులు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళలు, యువతులు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం తీసుకోవడానికి వెనుకాడవద్దన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న సీఐ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సీఐ గజేంద్ర కుమార్ హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్ తదితర వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం ద్వారా మోసాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సీఐ సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని, అందువల్ల బాధితులు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తామని గంగవరం ఎస్సై వెంకయ్య తెలిపారు. కార్యక్రమంలో గంగవరం ఎస్ఐతో పాటు ఏఎస్ఐ రత్నాకర్, హెచ్‌సీ ఇజ్రాయేల్ రాజు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీలంకతో రెండో టెస్టుకు ముందు కుల్దీప్‌కు గంభీర్ కీలక సూచన!

- వికెట్ల కోసం తొందరపడొద్దని కుల్దీప్‌కు గంభీర్ సూచన
- మంచి స్పెల్‌పై దృష్టి పెట్టాలని సూచించిన గంభీర్
- 20 వికెట్లు తీయగల బౌలింగ్ దళమే లక్ష్యమని వివరణ
- పరిస్థితులకు తగ్గట్టే తుది జట్టును ఎంచుకుంటామని స్పష్టీకరణ
- కుల్దీప్‌ను అత్యంత ప్రమాదకర బౌలర్‌గా అభివర్ణన



**హైదరాబాద్ పెన్ పవర్:** వికెట్లు తీయాలనే ఆత్రుతతో బౌలింగ్ చేయకుండా మంచి స్పెల్ వేయడంపైనే దృష్టి పెట్టాలని భారత హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు సూచించాడు. శ్రీలంకతో ఆదివారం ప్రారంభమయ్యే రెండో టెస్టు నేపథ్యంలో జట్టు కూర్పుపై చర్చ జరుగుతున్న వేళ ఈ వ్యాఖ్యలు చేశాడు.

గాలేలో జరిగిన తొలి టెస్టులో కుల్దీప్ ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. దీంతో రెండో టెస్టులో అతడి స్థానం గురించి చర్చ జరుగుతోంది. జట్టులో సారాంశ్ జైన్ రూపంలో మరో స్పిన్ ఆల్‌రౌండర్ కూడా అందుబాటులో ఉన్నాడు.అయితే టెస్టు మ్యాచ్ గెలవాలంటే 20 వికెట్లు తీయగల అత్యుత్తమ బౌలింగ్ దళాన్ని ఎంపిక చేస్తామని గంభీర్ స్పష్టం చేశాడు. పరిస్థితులను బట్టి తుది జట్టును నిర్ణయిస్తామని చెప్పాడు.కుల్దీప్‌తో తన చర్చల గురించి మాట్లాడుతూ.. వికెట్ల కోసం అత్యాశ పడకుండా మంచి స్పెల్ వేయడంపైనే దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలిపాడు. రిస్ట్ స్పిన్నర్లు వికెట్ల కోసం ఆత్రుత పడితే బౌలింగ్‌పై నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నాడు.కుల్దీప్ సామర్థ్యంపై తమకు పూర్తి నమ్మకం ఉందని గంభీర్ పేర్కొన్నాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా అతడు ప్రమాదకర బౌలర్‌గా మారగలడని తెలిపాడు. అయితే పరిస్థితులకు అనుగుణంగా ఫలితం ఇచ్చే బౌలింగ్ దళానికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశాడు.గాలే టెస్టు పిచ్‌పై కూడా గంభీర్ సంతృప్తి వ్యక్తం చేశాడు. స్పిన్నర్లు, పేసర్లు, బ్యాటర్లకు ఆ పిచ్ సహకరించిందని అన్నాడు. ఐదు రోజుల పాటు తీవ్రంగా శ్రమిస్తేనే టెస్టు మ్యాచ్ గెలవగలమని చెప్పాడు.అలాగే ఐదుగురు ప్రధాన బౌలర్లతో ఆడటం జట్టుకు వ్యూహాత్మకంగా ప్రయోజనకరమని పేర్కొన్నాడు. ఫ్లాట్ పిచ్‌లపై బౌలర్లను రొటేట్ చేసేందుకు ఇది అవకాశం ఇస్తుందని తెలిపాడు.

# 15 ఏళ్ల వైభవ్.. టెస్టుల్లోనూ అదరగొడతాడా? ద్రవిడ్ ఏమన్నాడంటే!

- వైభవ్ టెస్టు క్రికెట్‌కు కొత్త ఊపు తేగలడన్న ద్రవిడ్
- దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడనున్న వైభవ్
- రెడ్‌బాల్ క్రికెట్‌లో వైభవ్‌కు మరింత అనుభవం అవసరమన్న ద్రవిడ్
- వైభవ్ ఎదుగుదలపై ఓపిక అవసరమని ద్రవిడ్ సూచన
- సెప్టెంబరులో ఆస్ట్రేలియా-ఏతో ఇండియా-ఏ అనధికారిక టెస్టులు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 క్రికెట్‌లో సంచలనం సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. భవిష్యత్తులో టెస్టు క్రికెట్‌కు కొత్త ఉత్సాహాన్ని తీసుకురాగలడని భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ అన్నాడు. అయితే 15 ఏళ్ల వైభవ్ ఎదుగుదలను జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించాడు. అతడికి తగినంత సమయం, అనుభవం ఇవ్వాలని చెప్పాడు.వైభవ్ దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడనున్నాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో ఇప్పటికే సత్తా చాటిన అతడికి.. రెడ్‌బాల్ క్రికెట్‌లో నిలకడ సాధించేందుకు ఇది కీలక అవకాశం. 2025 ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున వైభవ్‌కు ద్రవిడ్ కోచ్‌గా వ్యవహరించాడు.వైభవ్ ఇప్పటివరకు ఎనిమిది ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అతడి సగటు 17.25గా ఉంది. దేశవాళీ రెడ్‌బాల్ క్రికెట్‌లో ఎక్కువకాలం వరుసగా ఆడే అవకాశం అతడికి ఇప్పటివరకు పెద్దగా దక్కలేదు. దులీప్ ట్రోఫీతో ఆ లోటు తీరే అవకాశం ఉంది. సెప్టెంబరులో ఆస్ట్రేలియా-ఏతో ఇండియా-ఏ రెండు అనధికారిక టెస్టులు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు కూడా వైభవ్‌కు ఉపయోగపడే అవకాశముంది.టీ20 క్రికెట్‌కు, టెస్టు క్రికెట్‌కు చాలా తేడా ఉంటుందని ద్రవిడ్ పేర్కొన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇన్నింగ్స్‌ను నిర్మించడం, ఒత్తిడిని తట్టుకోవడం, ఎక్కువసేపు ఏకాగ్రతతో బ్యాటింగ్ చేయడం వైభవ్ నేర్చుకోవాల్సి ఉంటుందని చెప్పాడు.వైభవ్ సూర్యవంశీకి ఇంకా 15 ఏళ్లేనని ద్రవిడ్ గుర్తు చేశాడు. అతడి కెరీర్‌లో విజయాలతో పాటు వైఫల్యాలు కూడా వస్తాయని పేర్కొన్నాడు. అందుకే అతడిపై ఓపికతో వ్యవహరించాలని సూచించాడు.టెస్టు క్రికెట్ మనుగడ సాగించాలన్నా, ఎదగాలన్నా మూడు ఫార్మాట్లలో ఆడగల ఆటగాళ్లు అవసరమని ద్రవిడ్ అన్నాడు. వైభవ్ భవిష్యత్తులో భారత్ తరఫున టెస్టు ఆటగాడిగా ఎదిగితే ప్రపంచ క్రికెట్‌కే అది ఆసక్తికర పరిణామమవుతుందని పేర్కొన్నాడు.

# 'లైక్స్, వ్యూస్ కాదు.. ట్రోఫీలే ముఖ్యం'.. గంభీర్ కీలక వ్యాఖ్యలు

- టెస్టుల్లో భారత్ ఇబ్బందుల్లో లేదన్న గంభీర్
- ర్యాంకింగ్స్ కంటే ట్రోఫీలు గెలవడమే లక్ష్యమని స్పష్టీకరణ
- శ్రీలంకపై భారత్ 1-0తో సిరీస్‌లో ఆధిక్యం
- గిల్, పడిక్కల్, సుతార్‌పై గంభీర్ విశ్వాసం
- 20 వికెట్లు తీసే బౌలింగ్ కూర్పే కీలకమని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టెస్టు జట్టు కష్టాల్లో ఉందన్న వాదనను హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తోసిపుచ్చారు. ఇటీవల ఎదురైన పరాజయాలను పతనంగా చూడొద్దని అన్నారు. జట్టు ప్రస్తుతం మార్పుల దశలో ఉందని స్పష్టం చేశాడు. తనకు ర్యాంకింగ్స్, సోషల్ మీడియాలో లైక్స్, వ్యూస్ హడావుడి కంటే ట్రోఫీలు గెలవడమే ముఖ్యమని చెప్పాడు.శ్రీలంకతో రెండో టెస్టుకు భారత్ సిద్ధమవుతోంది. గాలేలో జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. కొలంబో టెస్టుతో సిరీస్ విజేత ఎవరో తేలనుంది.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత భారత జట్టు భారీ మార్పులకు లోనైంది. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో స్వదేశీ సిరీస్‌ల్లో ఓటములు ఎదురయ్యాయి. ఆస్ట్రేలియా పర్యటనలోనూ భారత్‌కు నిరాశే ఎదురైంది. అయినా జట్టు గాడి తప్పిందని అనుకోవద్దని గంభీర్ అన్నాడు."మేం టెస్టు క్రికెట్‌లో ఇబ్బంది పడటం లేదు. ఇంగ్లండ్ పర్యటన తర్వాత సహేతుకమైన క్రికెట్ ఆడుతున్నాం. నా పని ట్రోఫీలు గెలవడం. నేను పట్టించుకునేది అదే" అని గంభీర్ స్పష్టం చేశాడు.కొత్త తరం ఆటగాళ్లపై గంభీర్ నమ్మకం వ్యక్తం చేశాడు. కొలంబోలో 20 వికెట్లు తీసే అత్యుత్తమ బౌలింగ్ కూర్పుతో బరిలోకి దిగుతామని చెప్పాడు. కుల్దీప్ యాదవ్ మంచి బౌలర్ అని పేర్కొన్నాడు. ఒకటి రెండు మ్యాచ్‌ల ప్రదర్శన ఆధారంగా ఆటగాళ్లను పక్కన పెట్టకూడదన్నాడు. క్రికెట్‌లో ఎత్తుపల్లాలు సహజమని, ఆటగాళ్లకు మరింత సమయం ఇవ్వాలని సూచించాడు. గిల్, పడిక్కల్, సుతార్‌లపై గంభీర్ విశ్వాసం ప్రకటించాడు.

మూడు టెస్టుల సిరీస్‌లకు గంభీర్ మద్దతు తెలిపాడు. తొలి టెస్టులో ఓడిన జట్టుకు పుంజుకునే అవకాశం మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఎక్కువగా ఉంటుందని చెప్పాడు. శ్రీలంకతో ప్రస్తుత సిరీస్ రెండు టెస్టులకే పరిమితం కావడంతో రెండో మ్యాచ్ ఫలితమే సిరీస్‌ను నిర్ణయించనుంది.



షామా సికిందర్ అద్భుతమైన డెనిమ్ లుక్



## జెట్ స్పీడ్‌లో ప్రజెట్ స్పీడ్‌లో ప్రభాస్ లైనప్ - హను రాఘవపూడితో మరో క్రేజీ ప్రాజెక్ట్!

ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్ వరుస ప్రాజెక్ట్‌లతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నారు. ఒకవైపు గ్లోబల్ ప్రాజెక్ట్‌లు చేస్తూనే.. మరోవైపు యువ దర్శకులతో ప్రయోగాత్మక చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఇప్పటికే పలు భారీ బడ్జెట్ సినిమాలతో బిజీగా ఉన్న ప్రభాస్ షెడ్యూల్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరనుందనే వార్తలు టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తోన్న -ఫౌజీ- షూటింగ్ చివరి దశకు చేరుకున్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామాపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి.ఈ సినిమా సెట్స్‌లో దర్శకుడు హను రాఘవపూడి వర్కింగ్ స్టైల్, టేకింగ్ విధానం ప్రభాస్‌కు బాగా నచ్చినట్లు తెలుస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో కథలోని డెప్త్, ఎమోషనల్ కంటెంట్ ప్రభాస్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయట. ఈ నేపథ్యంలోనే హను రాఘవపూడి చెప్పిన మరో సరికొత్త కథకు ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న -ఫౌజీ- అనుకున్న దానికంటే అద్భుతంగా రావడంతో? రిపీట్ కొలాబరేషన్‌కు తీస్తున్నట్లు సమాచారం.ఈ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటైన హోంబలే ఫిలిమ్స్ - మైత్రి మూవీ మేకర్స్ సంస్థల్లో ఏదో ఒకటి నిర్మించే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికే ఈ ప్రొడక్షన్ హౌస్‌లతో ప్రభాస్‌కు మంచి అనుబంధం ఉండటంతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే ఛాన్స్ ఉందంటున్నారు. మరోవైపు ప్రభాస్ ఖాతాలో ప్రకంపనలు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్న -కల్కి 2-, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న -స్పిరిట్-.. అలాగే ప్రశాంత్ నీల్ తో -సలార్ 2- వంటి భారీ చిత్రాలు క్యూలో ఉన్నాయి.ఇలాంటి బిజీ షెడ్యూల్ మధ్యలోనూ మరో కొత్త సినిమాకు డార్లింగ్ డేట్స్ కేటాయించడం ప్రభాస్ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఒకరి తర్వాత ఒకరుగా క్రేజీ ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతున్న రెబల్ స్టార్ వేగం చూస్తుంటే రాబోయే రెండు.. మూడేళ్లలో బాక్సాఫీస్ రికార్డులన్నీ డార్లింగ్ పేరిట ఖాయమనిపిస్తోంది. వరుస పాన్-ఇండియా చిత్రాలతో తెలుగు సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా నెక్స్ట్ లెవెల్‌కు తీసుకువెళ్తున్నారు. ప్రభాస్ తో పాటు బన్నీ కూడా అదే రేంజ్ లో కెరీర్ ని ప్లాన్ చేసుకుని ముందుకెళ్తున్నారు. ఇదే తరహాలో రామ్ చరణ్, ఎన్టీఆర్, మహేష్ కూడా భవిష్యత్ ప్రాజెక్ట్ లను ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే వారంతా కూడా తదుపరి చిత్రాల విషయంలో ఓ నిర్ణయానికి వచ్చారు

భాస్ లైనప్ - హను రాఘవపూడితో మరో క్రేజీ ప్రాజెక్ట్!

ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్ వరుస ప్రాజెక్ట్‌లతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నారు. ఒకవైపు గ్లోబల్ ప్రాజెక్ట్‌లు చేస్తూనే.. మరోవైపు యువ దర్శకులతో ప్రయోగాత్మక చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఇప్పటికే పలు భారీ బడ్జెట్ సినిమాలతో బిజీగా ఉన్న ప్రభాస్ షెడ్యూల్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరనుందనే వార్తలు టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తోన్న -ఫౌజీ- షూటింగ్ చివరి దశకు చేరుకున్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామాపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. ఈ సినిమా సెట్స్‌లో దర్శకుడు హను రాఘవపూడి వర్కింగ్ స్టైల్, టేకింగ్ విధానం ప్రభాస్‌కు బాగా నచ్చినట్లు తెలుస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో కథలోని డెప్త్, ఎమోషనల్ కంటెంట్ ప్రభాస్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయట. ఈ నేపథ్యంలోనే హను రాఘవపూడి చెప్పిన మరో సరికొత్త కథకు ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న -ఫౌజీ- అనుకున్న దానికంటే అద్భుతంగా రావడంతో? రిపీట్ కొలాబరేషన్‌కు తీస్తున్నట్లు సమాచారం.



బోల్డ్ స్ట్రీట్‌వేర్ స్టైల్‌లో మెరుపులు

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965